సంపుటి: 1 | సంచిక: 265 | పేజీలు: 6 | వెల: 2/- https://yaadharthavaadhi.in సోమవారం, 24 ఏప్రిల్ 2023
Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag

ప్రధాని పదవి కోసం కేసీఆర్ కలలు

తెలంగాణలో సీఎం సీట్లు కాపాడుకోవాలని అమిత్ షా హితువు

రాష్ట్రంలో రాబోయే ప్రభుత్వం మాదే
అధికారంలోకి రాగానే ముస్లిం రిజర్వేషన్ రద్దు చేస్తాం
ఆ రిజర్వేషన్లను ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అందజేస్తాం
చేవెళ్ల సభలో కేంద్రమంత్రి అమిత్ షా విమర్శలు

హైదరాబాద్ ఏప్రిల్ 23(యదార్థవాది)చేవెళ్ల విజయ సంకల్ప సభలో కేంద్ర మంత్రి అమిత్ షా పాల్గొన్నారు. సభలో ప్రసంగించిన అమిత్ షా సీఎం కేసీఆర్‌పై అమిత్ షా సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం కేసీఆర్ ప్రధాని కావాలని కలలు కంటున్నారన్న అమిత్ షా తర్వాత ప్రధాని కూడా మోదీనే అని తెలిపారు. ముందు సీఎం సీటును కాపాడుకోవాలని కేసీఆర్‌కు హితవు పలికారు. ఇదిలా ఉంటే, పేపర్ లీకేజీ వ్యవహారంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను అరెస్ట్ చేయటంపై కూడా తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. బీజేపీ అధ్యక్షులు నిర్వహించిన చేవెళ్ల విజయ సంకల్ప సభలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా. కీలక వ్యాఖ్యలు చేశారు. మొదటి నుంచే, సీఎం కేసీఆర్‌ను టార్గెట్ చేసిన అమిత్ షా. సంచలన కామెంట్లు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే ముస్లం రిజర్వేషన్‌ను రద్దు చేస్తామని అమిత్ షా సంచలన ప్రకటన చేశారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం రావాలా వద్దా అంటూ కార్యకర్తలను అడిగిన అమిత్, చేవెళ్ల విజయ సంకల్ప సభలో కేంద్ర మంత్రి అమిత్ షా పాల్గొన్నారు. సభలో ప్రసంగించిన అమిత్ షా.. సీఎం కేసీఆర్‌పై అమిత్ షా సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం కేసీఆర్ ప్రధాని కావాలని కలలు కంటున్నారన్న అమిత్ షా.. తర్వాత ప్రధాని కూడా మోదీనే అని తెలిపారు. ముందు మిగతా 2లో..

అకాల వర్షాలపై కేసీఆర్ సమీక్ష

పంట నష్టంపై వివరాలు సేకరించాలని అధికారులకు ఆదేశం

2 లో..

కేసీఆర్ అవినీతిలో ఈటల భాగస్వామి

రేవంత్‌రెడ్డికి భట్టి మద్దతు

హైదరాబాద్ ఏప్రిల్ 23(యదార్థవాది)పేదల కోసం, రైతుల కోసం, నీళ్ల విజయయాత్రతో పనచేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రేవంత్ రెడ్డితటుల రాజేందర్ వ్యవహారంపై భట్టి స్పందించారు. ఈ విషయంలో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డికి మద్దతుగా మాట్లాడారు. కేసీఆర్ అవినీతిలో ఈటల రాజేందర్ భాగస్వామి అని భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఈటల చెప్పేదానికి, చేసే దానికి పొంతన మిగతా 2లో..

దేశమే నా ఇల్లు

లోక్‌సభ సభ్యత్వం రద్దు చేసి ఇల్లు ఖాళీ చేయించారు..
కర్ణాటక పర్యటనలో రాహుల్ గాంధీ వ్యాఖ్య

బెంగుళూరు ఏప్రిల్ 23 (యదార్థవాది) కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదివారం కర్ణాటకలోని విజయపురలో భారీ రోడ్డు షో నిర్వహించారు. ప్రత్యేకంగా రూపొందించిన వాహనం పైన నిలబడి ప్రజలకు అభివాదం చేశారు. చాలామంది రాహుల్, రాహుల్ అంటూ నినాదాలు చేస్తూ, బిగ్గరగా సీట్స్ చెబుతూ కనిపించారు. ఆయన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి రోడ్ షోను ప్రారంభించారు. శివాజీ సర్కిల్, కనకదాస సర్కిల్ నుండి దప్పుల చప్పుడుతో వివిధ ప్రాంతాల్లో రోడ్డు షోను నిర్వహించారు. రాహుల్ గాంధీ ఈ రోజు ముందుగా తన రెండు రోజుల కర్ణాటక పర్యటనను కుడాల సంగమం నుండే ప్రారంభించారు. అక్కడ ఆయన 12వ శతాబ్దపు కవి సంఘ సంస్కర్త బసవేశ్వరుని జయంతి సందర్భంగా నివాళులు అర్పించారు. కర్ణాటక ఎన్నికల ప్రచార క్షాలీలో రాహుల్ మాట్లాడుతూ తన లోక్ సభ సభ్యత్వాన్ని రద్దు చేశారని, అధికార బంగ్లా ఖాళీ చేయాలని అధికార వక్తలు చేశారు. అయితే సందర్భాని మంది తమ ఇంటికి రావాలని, తమ ఇళ్లు తీసుకోవాలని తనకు లేఖలు రాశారని గుర్తు చేసుకున్నారు. తనకు ఇళ్లు అవసరం లేదని, దేశమే తన ఇళ్లు ఇని పేర్కొన్నారు.

పులివెందులలో సీబీఐ

అవినాశ్‌రెడ్డి, వైఎస్ వివేకా ఇల్లు పరిశీలన

2లో..

అధికారులే అభివృద్ధికి సారథులు

నేషనల్ సివిల్ సర్వీసెస్ డే వేడుకలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య

హైదరాబాద్ ఏప్రిల్ 23 (యదార్థవాది) అధికారులు అభివృద్ధికి సారథులు. భవిష్యత్తుకు వారధులుగా నిలవాలని భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు పిలుపు నిచ్చారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నేషనల్ సివిల్ సర్వీసెస్ డే వేడుకల్లో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. రాజకీయాల్లో విలువలు పడిపోతున్నాయని, ఎన్ని సభలు కాస్తా కొట్టాడుకునే మిగతా 2లో..

ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. మునుగోడు వివారం టీజీపీ, టీఆర్ఎస్ అతిరాలో భాగమేనని భట్టి అన్నారు. దీన్ని తాము ఖండిస్తున్నామని, అన్ని విషయాలు ప్రజలకు వివరిస్తామని తెలిపారు. టీజీపీ, టీఆర్ఎస్ పార్టీలకు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు.

హైందవ మతాన్ని సంస్కరించిన బసవేశ్వరుడు

నారాయణపేట ఏప్రిల్ 23 (యదార్థవాది) బసవేశ్వరుడు హైందవ మతాన్ని సంస్కరించి ప్రముఖులలో ఒకరు. ఆయన సమాజంలో కుల,వర్గ, లింగ బేధాలు లేవని, అందరం సమానమేనని సమారు గత ఎనిమిది వందల సంవత్సరాల క్రితమే చాటి చెప్పారని కలెక్టరేట్ లో ప్రజావాణి హాల్ లో బసవేశ్వర జయంతి సందర్భంగా నారాయణపేట శాసన సభ్యులు యస్. రాజేందర్ రెడ్డి అన్నారు. కలెక్టరేట్ ప్రజావాణి హాల్ లో బిసి వెల్ఫేర్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవానికి నారాయణపేట శాసన సభ్యులు ముఖ్య అతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బసవేశ్వర జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించడం చాలా అభినందనీయమన్నారు. బసవేశ్వరుడిని బసవన్న, బసవడు, విశ్వగురు అని పిలుస్తారన్నారు. సమాజంలో కుల వ్యవస్థను, వర్గ భేదాలను, లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయ వాది, లింగాయత మత స్థాపించారన్నారు. కర్ణాటకలోని బాగేవాడిలో బసవేశ్వరుడు చిన్న వయసులోనే శైవ పురాణ గాథలను అభ్యసించాడు, ఉపన యనం చేస్తున్న తల్లి దండ్రులను వరలి కూడలసంగమ అనే పుణ్యక్షేత్రం దగ్గరకు చేరి, అక్కడ ఉన్న సంగమేశ్వరుణ్ణి సష్టతో ధ్యానించాడు. 12వ శతాబ్దంలో కర్ణాటక దేశాన్ని పాలించిన బిజ్జలుని కొలువులో చిన్న ఉద్యోగిగా చేరి, అతని భాండాగారానికి ప్రధాన అధికారియై భండారీ బసవడుగ ఖ్యాతి నొందారన్నారు. బసవేశ్వరుడు బోధించిన సంప్రదాయమే అనంతర కాలంలో లింగాయత దర్శనం స్థిరపడింది. పాల్కురికి సోమనాథుడు తెలుగులో బసవ పురాణం రాశారన్న గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ మయంక్ మిత్తల్, బిసి సంక్షేమ అధికారి కృష్ణమాచారి, ఎస్సీ సంక్షేమ అధికారి కమ్రాజుమారి, మున్సిపల్ వైస్ చైర్మన్ గంధ అనసూయ, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

బాల్య మిత్రుని యాదిలో అన్నదానం

ముస్తాబాద్,ఏప్రిల్ 23 (యదార్థవాది) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో ఏప్రిల్ 14వ తేదీన కీంపం సమీన్(23)అకస్మిక మరణం సంభవించడంతో సమీన్ మిత్ర బృందం హృదయ విదార బాధాకరమైన విషయాన్ని జీర్ణించు కోలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.అయితే మిత్రుడి జన్మదినం పురస్కరించుకొని గంభీరావుపేట మండల కేంద్రంలోని మా అభాగ్యుల వృద్ధాశమంలో ఉదయం అల్పాహారం,మధ్యాహ్నం,రాత్రి భోజనం ఏర్పాటు చేసి అలాగే పండ్లు పంపిణీ చేశారు. ఈ ఆశ్రమంలో ఒకరోజు వారితో బస చేయడం మాకు చాలా ఆనందంగా ఉంది.,తరోజు మా మధ్య సమీన్ లేకున్నా అతని జ్ఞాపకాలు మా గుండెల్లో చిరస్థాయిగా ఉంటాయని సమీన్ మిత్రబృందం తెలియజేశారు.ఈ సందర్భంగా మా మిత్రుడి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ముస్తాబాద్ 2015-16 పదవ తరగతి మిత్రులు,ఈ కార్యక్రమానికి అకాశం మా అభాగ్యుల వృద్ధాశమం నిర్వాహకులు నర్సగౌడ్ కు దన్యవాదాలు తెలియజేశారు.

రోడ్డుపై మురుగు నీరు ఇబ్బందుల్లో ప్రజలు

గంభీరావుపేట ఏప్రిల్ 23 (యదార్థవాది) రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట – సిద్దిపేట ప్రధాన రోడ్డుపై మురుగు నీరు.ఇబ్బందుల్లో ప్రజలు రోడ్డుపై పారుతున్న మురుగులో వాహనదారులు, పాదచారులు నడవలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పక్కనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉన్న పట్టించుకో వడంలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వందల సంఖ్యలో రోగులు వస్తుంటారు . సిద్దిపేట- కామారెడ్డి రాదిలో నిత్యం వందల సంఖ్యలోవాహనాలు తిరుగు తుంటాయి. నెలల తరబడి ఇదే సమస్యకి అని వెంటనే ప్రజా ప్రతినిధులు, అధికారులు మురుగు నీటి సమస్యను పరిష్కరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

అకాల వర్షాలపై కేసీఆర్ సమీక్ష

హైదరాబాద్ ఏప్రిల్ 23 (యదార్థవాది) రాష్ట్రంలో ఇటీవల కురినిన అకాల వర్షాలపై సీఎం కేసీఆర్ సమీక్ష నిర్వహించారు. అన్ని జిల్లాల కలెక్టర్ల నుంచి పంట నష్ట వివరాలు సేకరించాలని సీఎస్‌ను ఆదేశించారు. తెలంగాణలోని పలు జిల్లాలో అకాల వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. పంట చేతికొచ్చే సమయాన్ని వడగళ్ల వాన కురిని రైతులకు కడగండ్లు మిగిల్చుతున్నాయి. శుక్రవారం రాత్రి రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వడగళ్ల వర్షం కురినింది. దీంతో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. వరి, మొక్కజొన్న, పుచ్చ, నిమ్మ, మామిడి వంటి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఆరుగాలం రైతులు శ్రమించి పంటలు పండిస్తే, అమ్మమనే సమయానికి వరుణుడు ఇలా బీభత్సం సృష్టించటంతో రైతన్నలు తీరని ఆవేదనలో మునిగి పోయారు. దీంతో ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు నిర్ణయించింది. రాష్ట్రంలో కురుస్తున్న అకాల వర్షాలపై ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అన్ని జిల్లాల్లో అకాల వర్షాల కారణంగా జరిగిన పంట నష్టాన్ని అంచనా వేయాలని తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శాంతి కుమారికి సీఎం ఆదేశాలను జారీ చేశారు. పంటనష్టం పై అన్ని జిల్లాల కలెక్టర్లతో మట్లాడి నివేదికలను తెప్పించాలని సీఎం సూచించారు.గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో భిన్న వాతావరణం నెలకొంది. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో కురినిన భారీ వర్షాలు కురుస్తున్నాయి. నెల రోజుల క్రితం వడగళ్ల వాన బీభత్సం సృష్టించి. దీంతో రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట నీట పాలైంది. పంట నష్టం వాటిల్లిన ప్రాంతాల్లో సీఎం కేసీఆర్ గతనెల పర్యటించారు. రైతులతో మాట్లాడిన పంటనష్టంపై వివరాలు తెలుసుకున్నారు. పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. పంట నష్టపోయిన రైతులకు ప్రతి ఎకరాకు రూ. 10 వేల చొప్పున ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించారు.

రైతును మేమే కాపాడుకుంటాం : కేసీఆర్

సీఎం అదేశాల మేరకు ఇప్పటికే పలు జిల్లాలో పంట నష్టపరిహారాన్ని అందజేశారు. 33 శాతం పంట నష్టపోయిన రైతులకు పరిహారాన్ని చెల్లిస్తున్నారు. రెండోజాబల క్రితం కూడా భారీ వర్షాల కారణంగా పంట నష్ట పోయిన రైతులకు కూడా ఎకరానికి రూ.10 వేల చొప్పున పరిహారం అందించే అవకాశం ఉంది. కలెక్టర్ల ద్వారా నివేదిక అందిన అనంతరం ఆ రైతులకు కూడా పరిహారం అందించి నున్నారు.

అధికారులే అభివృద్ధికి సారథులు

మొదటిపేజీ తరువాయి..

సభలూ మాదుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాల్లో విలువల పడిపోతున్నాయని.. చట్ట సభలు కాస్త కొట్లాడుకునే సభలుగా మారుతున్నాయని భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని సందరయ్య విజ్ఞాన కేంద్రంలో నేషనల్ సివిల్ సర్వీసెస్ డే వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సివిల్ సర్వీసెస్ అధికారులను ఉద్దేశించి ప్రసంగించారు. భారత సివిల్ సర్వీసెస్ దేశ వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. రాజకీయ నాయకులు, సివిల్ సర్వీసెస్ , న్యాయ వ్యవస్థలే ఉన్నవారు. మీదిమీరాలే ఉన్నవారు సిష్టాక్షేరాగా తమ బాధ్యతలను నిర్వహించాలని సూచించారు. ఆయా రంగాల్లో వారు సమర్థవంతంగా సేవలు అందిస్తే.. దేశం వృద్ధి సాధిస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.అధికారులు అభివృద్ధికి సారథులు.. భవిష్యత్తు వారదులు: ప్రిన్సిపల్ సార్క్ దేశాన్ని, ప్రజల ఆలోచనలను కూడా రోచుకున్నారని వెంకయ్య విమర్శించారు. దేశ పురోభివృద్ధికి పరి ఒక్కరూ అంతేం కావాలని పిలుపు నిచ్చారు. సివిల్ సర్వీసెస్‌లో ఉన్నవారు పీతి, నిజాయతీతో వ్యవహరించాలని తెలిపారు. ప్రజలకు నేరుగా లబ్ది కలగ జేయడంలో సివిల్ సర్వీసెస్ అధికారులదే కీలకపాత్ర అని గుర్తు చేశారు. అధికారులు అంటే అభివృద్ధికి సారథులు, భవిష్యత్‌కు వారథులు అని కితాబిచ్చారు. కాలానుగుణంగా భవిష్యత్ మార్పులకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందిస్తారని చెప్పారు. అధికారులు ప్రజల బాధలను సావధానంగా, ఓర్పుగా వినాలని సూచించారు. బుల్లెట్ కంటే బ్యాలెట్ శక్తివంతమైనది: ఇప్పుడున్న రాజకీయ నాయకులు అవకాశవాదులుగా మారిపోతున్నారు.. క్యాస్ట్, కమ్యూనిటీ, క్యాష్, క్రిమినాలిటీ వంటివి ప్రస్తుత రాజకీయాల్లోకి వచ్చేశాయని ఆవేదన చెందారు. అధికారులు, రాజకీయ నాయకులు అవినీతికి పాల్పడుతం నిర్గచేయ తనమని అగ్రహించారు. సివిల్ సర్వీస్ అదర్శవంతమని, అంతకి విషామం కలిగించే వారి విషయంలో అప్రమత్తంగా ఉండాలని వెంకయ్య నాయుడు హెచ్చరించారు. బుల్లెట్ కంటే బ్యాలెట్ చాలా శక్తివంత మైందని అని.. ఎన్నికలు వచ్చినప్పుడు పక్షపాతంగా ఓట్లు వేయడం సరికాదని పిలుపించారు. సివిల్ సర్వీసెస్‌లో ఉండే వారు తెలివిగా వ్యవహరించాలన్నారు.పరిపాలన ఉత్తర్వులు, కోర్టు వారనలు స్థానిక భాషలో ఉండాలనే సంప్రదాయాన్ని పాటించాలని పెర్లలు చూసిన దాలో నడవాలని వెంకయ్య సూచించారు. తెలుగు భాష చదువుకున్న తాను భారత ఉపరాష్ట్రపతి కాలేదా అని ప్రశ్నించారు. మాతృభాషలో చదివితే ఉన్నత స్థానాలకు వెళ్లలేమన్నది అపోహ మాత్రమేనని అన్నారు. పరిపాలన తత్తర్యులు మాతృభాషలో ఉండాలని, కోర్టులు సైతం భాషల్లో వారసలు వినిపించాలని మాజీ రాష్ట్రపతి వెంకయ్య నాయుడు విన్నవించారు.

పులి వెందులలో సీబీఐ

హైదరాబాద్ ఏప్రిల్ 23(యదార్థవాది) వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసు విచారణలో భాగంగా దర్యాప్తు సంస్థ సీబీఐ బృందం మరోసారి పులివెందులకు వెళ్ళింది. అధికారులు తొలుత వైయస్ వివేకా నివాసానికి వెళ్లారు. అక్కడ హత్య జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. ఆ తర్వాత సీబీఐ బృందం ఎంపీ అవినాశ్ రెడ్డి ఇంటికి వెళ్లింది. అవినాశ్ రెడ్డి సీని రమణారెడ్డితో మాట్లాడారు. అలాగే వివేకా కంప్యూటర్ ఆపరేటర్ ఇనయతుల్లాతోను మాట్లాడారు. సీబీఐ సిట్ బృందం అధికారులు పులివెందులకు వెళ్లారు. వైయస్ వివేకా హత్య స్థలంలోని బాత్రూమ్, బెడ్రూమ్ ప్రాంతాలను పరిశీలించారు. అటు తర్వాత వివేకా ఇంటి నుండి బయటకు వచ్చి సమీపంలోని అవినాశ్ రెడ్డి నివాసానికి వెళ్లారు. ఇంటి పరిసరాలను పరిశీలించారు. అవినాశ్ రెడ్డి ఇంటిని పరిశీలించాక తిరిగి వివేకా ఇంటికి వచ్చి, హత్య జరిగిన ప్రాంతాన్ని చూశారు. హత్య జరిగిన రోజున, సమయంలో ఎవరెవరు ఉన్నారో ఆరా తీశారు. అవినాశ్ రెడ్డి ఇంటి నుండి వివేకా ఇంటికి ఎంత సమయంలో రాదొచ్చునో సాంకేతిక ఆధారాలు సేకరించారు. కాగా అవినాశ్ రెడ్డి వెబుతోంది నిజమే కాదో నిర్ధారణ చేసుకునేందుకు, అతడి ఫోను సీబీఐ అధికారులు పులివెందుల రింగ్ రోడ్ వద్దకు తీసుకెళ్లినట్లు తెలుస్తోంది.

వైద్య శిబిరానికి విశేష స్పందన

య లమంచిలి ఏప్రిల్ 23(యదార్థవాది) అచ్యుతాపురం మండలంలోని కొండకర్ల గ్రామంలో అనిల్ సీడుకొండ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. వైఎస్ఆర్సీపీ కార్యాలయ ప్రారంభించారు.ఈ శిబిరంలోని బీపీ, షుగర్ కంటి చూపు, దంత సమస్య చెవి,ముక్కు గొంతు సమస్యలు సుమారు 200 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దూళి నూకరాజు సన్నాసినాయుడు, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

ఆనాద శవానికి దహన సంస్కారాలు

తిరువతి ఏప్రిల్ 23 (యదార్థవాది) ఆలోసాగర్ లోని ఓ అనాధ శవానికి , మానవత్వం చూపిన వైఎస్ఆర్సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు అజయ్ కుమార్ తన సొంత ఖర్చులతో దాన క్రియలు జరిపించారు. శనివారం తిరుపతిలోని ఆలోసగర్ ప్రాంతంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి చనిపోయి ఉండడాన్ని గమనించిన స్థానికులు ఆ విషయాన్ని వైఎస్ఆర్సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు అరే. అజయ్ కుమార్ కి తెలియజేయడంతో ఆయన వెంటనే అక్కడికి చేరుకొని తన సొంత ఖర్చులతో అనాధ శవానికి దహన సంస్కారాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఉమా యాదవ్ ఎన్ కే బాబు అజయ్ కుమార్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఎస్టీ కాలనీ సమస్యలు పరిష్కరించాలి

చలకటూరిపేట ఏప్రిల్ 23 (యదార్థవాది) ఎడ్లపాడు మండలంలోని గల జగ్గాపురం ఎస్టీ కాలనీవాసుల స్థానిక ఎన్నార్జీ సెంటర్లోని గల ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు బీ. శ్రీను నాయక్ ను శనివారం కలవడం జరిగింది. జగనన్న కాలనీలో నలుగురు లబ్ధిదారులకు మాత్రమే న్యాయం జరిగిందని, సుమారు 45 మంది నిరుపేద కుటుంబాలవారు ఉన్నారని, వారికి ఏటువంటి స్థలాలు లేవని పేర్కొన్నారు.కాలనీ లో ఉన్న ఎస్టీ కమిటీ చేలు తిప్లలపట్టకు చేరింపని, సాగు చేసుకునేందుకు వ్యవసాయ భూమి వచ్చే విధంగా చూడాలన్నారు. ఈ సందర్భంగా బీ. శ్రీను నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ ఎస్టీ కాలనీల పరిస్థితులు దుర్భరమైన పరిస్థితిలో నెలకొని ఉన్నాయని, ఎన్నికలలో ఓటు బ్యాంకుగా వాడుకొని ఎస్టీలకు న్యాయం చేయడంలో పాలకులు, అధికారులు విఫలమవుతున్నారని ఆగ్రహం వ్యక్తపరిచారు. సంఘంధిత అధికారులు స్పందించి ఎస్టీలకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యడ్లపాడు మండల గౌరవ అధ్యక్షులు మొగిలి తిరుపతిరావు, కార్యదర్శి మొగిలి ఏడుకొండలు, ఉపాధ్యక్షులు దేవరకొండ దానయ్య, కాలనీవాసులు కుంభ కోటేశ్వరరావు, ఉయ్యూల వీరయ్య, కుంభ శివ కోటేశ్వరరావు, మొగిలి త్రినాథరావు, మొగిలి వేణుగోపాలరావు, కుంభ నాగ మల్లేశ్వర రావు, మేడ నాగమల్లేశ్వరరావు, మొగిలి ఆంజనేయులతో పాటు పలువురు పాల్గొన్నారు.

..కేసీఆర్ కలలు

మొదటిపేజీ తరువాయి..

సీఎం సీటును కాపాడుకోవాలని కేసీఆర్‌కు హితవు పలికారు. ఇదిలా ఉంటే పేపర్ లీకేజీ వ్యవహారంలో టీజీపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను అరెస్ట్ చేయటంపై కూడా తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. టీజీపీ అధ్యర్యంలో నిర్వహించిన నేడెళ్ల విజయ సంకల్ప సభలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. మొదటి నుంచే సీఎం కేసీఆర్‌ను టార్గెట్ చేసిన అమిత్ షా, సంచలన కామెంట్లు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో టీజీపీ అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్‌ను రద్దు చేస్తామని అమిత్ షా సంచలన ప్రకటన చేశారు. తెలంగాణలో టీజీపీ ప్రభుత్వం రావాలా వద్దా అంటూ కార్యకర్తలను అడిగిన అమిత్ షా,సమాధానం ఢిల్లీలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీకి వినపడేలా చెప్పాలన్నారు. తొమ్మిదేళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి పాలన కొనసాగిస్తోందని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో టీజీపీ ప్రభుత్వ రావడం ఖాయమని అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు మార్పు కోసం తహతహలాడుతున్నారని, రాష్ట్రంలో వచ్చేది టీజీపీ ప్రభుత్వమేనని అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. మరోవైపు, పేపర్ లీకేజీ ఘటనపై తీవ్ర స్థాయిలో స్పందించారు అమిత్ షా. పేపర్ లీక్ ఘటన గురించి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే టీజీపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను అరెస్ట్ చేశారని మండిపడ్డారు. ఆయన ఏం తప్పు చేశారని బండి సంజయ్‌ను అరెస్ట్ చేశారని ప్రశ్నించారు. అరెస్ట్‌లకు టీజీపీ నేతలు, కార్యకర్తలు ఏమాత్రం భయపడరన్నారు. టీఎస్ఎస్సీ పేపర్ లీకేజీతో లక్షల మంత్రి యువతకు అన్యాయం జరుగుతోందని అంగీకార వ్యక్తం చేశారు. అయితే తెలంగాణలో ఏ పరీక్ష పెట్టినా పేపర్ లీక్ అవుతోందన్న అనుమానం అమిత్ షా ఇలాంటి ఘటనలపై సీఎం కేసీఆర్ ఇప్పటికీ స్పందించకపోవటం విచ్చరమన్నారు. పేపర్ లీకేజీ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపిస్తే ఏవి పాలు ఏవి నీళ్లు అనేది బయట పడుతుందని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల్ని రోచు కుతిలోంచింది, అవినీతి గంగా ప్రవహిస్తోందన్నారు. తెలంగాణ సీఎం, టీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై హూటు విమర్శలు చేశారు కేంద్ర హోం మంత్రి అమిత్ షా. టీఎస్ఎస్సీ పేపర్ లీకేజీపై ప్రశ్నించినందుకు టీజీపీ తెలంగాణ అధ్యక్షుడు బండి సంజయ్ ను అరెస్ట్ చేసిందని కేసీఆర్ ప్రభుత్వంపై మండిపడ్డారు. టీజీపీ కార్యకర్తలను కూడా అరెస్ట్ చేశారన్నారు. రాష్ట్రంలో తొమ్మిదేళ్లుగా టీఆర్ఎస్ నియామకం చేపట్టాలని ధ్యజమెత్తారు. తెలంగాణ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని ఆరోపించారు. ఈ అవినీతి సర్కారు తుదరోగానికి గురవుతోందని స్పష్టం చేశారు. ఉద్యోగాల భర్తీ పేరుతో కేసీఆర్ సర్కారు దోచుకుంటోందని ఆరోపించారు. టీఆర్ఎస్ పార్టీని టీఆర్ఎస్‌గా మార్చి ప్రధాని కావాలని కేసీఆర్ కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. కేంద్రంలో కాదు తెలంగాణ నుంచే ఆ పార్టీని పార ద్రోలేందుకు ఇక్కడ ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. కేసీఆర్ ను నిన్ను గద్దె దించేవరకు టీజీపీ పోరాటం ఆగదని అమిత్ షా హామ్చా నించారు. తెలంగాణను కేసీఆర్ కుటుంబం ఎటీఎంల భాండీగోదంగా మార్చేశారు. టీఆర్ఎస్ స్టీరింగ్ ముజ్జన్ చేతిలో ఉందని ఎద్దేవా చేశారు. తెలంగాణలో అనధికార ముస్లింల రిజర్వేషన్లను తొలగిస్తామని వాటిని ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కేటాయిస్తామన్నారు. తెలంగాణలో కేసీఆర్ సర్కారుకు రోజులు దగ్గరపడ్డాయన్నారు. టీజీపీని గెలిపిస్తే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం లో వచ్చేది టీజీపీ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. ఉద్యోగాల భర్తీ పేరుతో కేసీఆర్ సర్కారు దోచుకుంటోందని ఆరోపించారు. టీఆర్ఎస్ పార్టీని టీఆర్ఎస్‌గా మార్చి ప్రధాని కావాలని కేసీఆర్ కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. కేంద్రంలో కాదు, తెలంగాణ నుంచే ఆ పార్టీని పారద్రోలేందుకు ఇక్కడ ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. కేసీఆర్ చెప్పిన తెరవి విన, నిన్ను గద్దె దించేవరకు టీజీపీ పోరాటం ఆగదు అని అమిత్ షా హామ్చా నించారు. తెలంగాణను కేసీఆర్ కుటుంబం ఎటీఎంల భాండీగోదంగా మార్చేశారన్నారు. టీఆర్ఎస్ స్టీరింగ్ ముజ్జన్ చేతిలో ఉందని ఎద్దేవా చేశారు. తెలంగాణలో అనధికార ముస్లింల రిజర్వేషన్లను తొలగిస్తామని వాటిని ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కేటాయిస్తామన్నారు. తెలంగాణలో కేసీఆర్ సర్కారుకు రోజులు దగ్గరపడ్డాయన్నారు. టీజీపీని గెలిపిస్తే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందన్నారు.

పాకాల, ఏప్రిల్ 23 (యుదార్థవాది): తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం ఇరంగారిపల్లి సమీపంలో ఉన్న బొంతల గంగమ్మను ఆదివారం స్థానిక ప్రజలు,ఇరంగారిపల్లి మాజీ సర్పంచ్ నాగరాజు కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అమ్మవారికి పూజా పురస్కారాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా బోయకొండ గంగమ్మ ఆలయ కమిటీ సభ్యుడు అశోక్,నాగరాజ మాట్లాడుతూ బోయకొండ గంగమ్మ అంతటి విశేష మహిమలు కలిగిన తల్లి బొంతల గంగమ్మ అని అన్నారు. అమ్మవారిని నమ్మి మొక్కుకున్న భక్తులకు వరాలు ఇచ్చే తల్లి అని తెలిపారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు,అంబిలిని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు,భక్తులు.తదితరులు పాల్గొన్నారు.

మృతుని చిత్రపటానికి నివాళులు

అడ్డగూడూరు, ఏప్రిల్ 23 (యుదార్థవాది): అడ్డగూడూర్ మండలం చిర్రగూడూర్ గ్రామానికి చెందిన కుంభం సోమ సాయిలు ఇటీవల కాలంలో మృతిచెందారు. వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి లర్పించి ఆర్థిక సహాయం అందజేసిన తెలంగాణ ఉద్యమకారులు ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్. ఈ కార్యక్రమంలో చిత్తలూరి సుధాకర్ గౌడ్ అడ్డగూడూర్ గౌడ సంఘం మండల అధ్యక్షులు చిత్తలూరు సోమ నర్సయ్య గౌడ్ ఆరాధ్య ఫౌండేషన్ చిర్రగూడూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు నిమ్మల నర్సయ్య గౌడ్ కుంభం సత్తయ్య గౌడ్ కుంభం గోపాల్ చిత్తలూరి నవీన్ కుమార్ చిత్తలూరి సాయి కృష్ణ మలుగురి శివ దర్శనాల పరుశురాం ఎస్సీ మోహన్ కూటికంటి అన్నమయ్య దర్శనం అనిల పులిమామిడి రంజిత్ చిత్తలూరి మహేష్ దూదిమట్ల శివ కుటుంబ సభ్యులు,గ్రామస్తులు ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సాగర తీరంలో.. శ్యాం బాబా జాగరణ వేడుకలు

విశాఖపట్నం, ఏప్రిల్ 23 (యుదార్థవాది) : అపన వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సాగర తీరంలో శ్యాం బాబా జాగరణ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. సర్జీట్ అల్లిల ప్రముఖ గాయకుడు ఈ వేడుకకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. భక్తి శ్రద్ధలతో పూజలు చేసి, స్వామి వారి బజన తీర్థ ప్రసాదాలతో లంగరంగ బైభవంగా జరుపుకున్నారు. దినేష్ అగర్వాల్ కార్యదర్శి ఆర్ పి సింగ్ ఉప కార్యదర్శి మణిపాల్ బిష్ణోయ్ సెకరటేరి కమిటీ అగర్వాల్ ట్రెజరీ లలిత్ గౌడ్, జితేందర్, బావార్ సింగ్, మోహిత్, హనీష్ కుమార్ తదితర ఆలయ కమిటీ సభ్యులు ప్రతి ఏటా ఈ వేడుక చేస్తామని తెలిపారు.

ముంబైలో నేటి నుంచి సువార్త స్వస్థత సభలు

ఆర్మూర్, ఏప్రిల్ 23 (యుదార్థవాది) ముంబయి మహా నగరంలో ఇతర మతస్థ లతో పాటు తెలుగు క్రైస్తవ సోదరులు మంచి సంఖ్యలో ఉన్నారు. "హెూలీ న్నా ఫెలో షిప్-ముంబై" వారి ఆధ్వర్యం లో ఏప్రిల్ 24, 25, 26వరకు మూడు రోజుల పాటు సువార్త స్వస్థత సభలు జరుగనున్నాయి. ఇవి ముంబై తూర్పు అంధేరిలోని విష్ణన్ ఎక్స్ట్రిన్ సైడ్ గుండవల్లి మెట్రో స్టేషన్ క్రింద, ఫ్రీ మేథోడిస్ట్ చర్చ్ స్థలంలో ప్రతి రోజు సాయంత్రం ఆరు గంటలకు ఆరంభం కానున్నాయి. ఈ అద్భుతమైన స్వస్థత సభలకు ఆంధ్రప్రదేశ్ మదనపల్లి జిల్లానుండియేలు మినిస్ట్రీకు చెందిన దైవజనులు రెవరెండ్ ఎస్.రాజశేఖర్ (ప్రవచన కర్తమానకులు) గారు హాజరై గొప్ప సందేశాలు ఇవ్వనున్నారు. ఇట్టి బృహత్తరమైన సభల నుంచి సకల స్వస్థత పొందదానికి కుల మత బేధాలు లేకుండా ముంబై సమీపంలో ఠాణే తదితర ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో ప్రజలు హాజరుకావాలని హెూనన్నా మినిస్ట్రీస్ పాస్టర్ ఆనంద్ జయకుమార్ గెడ్డమ గారు ఆహ్వానిస్తున్నారు.

28న ఎమ్.ఎస్.పి. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మహనీయుల జయంతిని విజయవంతం చేయండి

ఎడవల్లి, ఏప్రిల్ 21 (యుదార్థవాది) బోధన్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎమ్.ఎస్.పి. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగే మహనీయుల జయంతిని విజయవంతం చేయాలని ఎంఎస్పి జిల్లా కో-ఆర్డినేటర్ దళ్ల సురేష్ మాజీఎస్. తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాన్యశ్రీ మందకృష్ణమాదిగ ఎమ్.ఎస్.పి.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు విచ్చేస్తున్నారు. కావున ఈ మహనీయుల జయంతిని ప్రతి ఒక్కరు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు. అందులో భాగంగా ఎడవల్లి మండల కేంద్రంలో కరపత్రాలు అవిష్కరించిన ఎంయస్పి జిల్లా కోఆర్డినేటర్ దళ్ల సురేష్ మాజీఎస్. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు కర్రోళ్ల గంగాధర్, మేతరి పోచయ్య, భూమయ్య తదితర కుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

30న మహనీయుల జయంతిని విజయవంతం చేయండి.

ఎడవల్లి, ఏప్రిల్ 23 (యుదార్థవాది) ఎడవల్లి మండలములోని సాటాపూర్ గేటు వద్ద అంబేద్కర్ సంఘం నాయకులు వాగ్మారే సూర్యకాంత్ ఆధ్వర్యంలోమహనీయుల జయంతి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ కమిటీ బోధన్ డివిజన్ కన్వీనర్ నిరడి ఈశ్వర్, ప్రధాన కార్యదర్శి ఈశ్వర రాష్ట్రాల కేంద్ర గిడ్డంగుల సంస్థ చేనేజర్ పరిమ కోటేశ్వర్ మాట్లాడుతూ మహనీయుల జయంతి ఈ నెల 30న స్థలం. అంబేద్కర్ చౌరస్తా వద్ద, బోధన్ నందు నిర్వహిస్తున్నామని, అలాగే మహనీయుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, జి.వి హన్న కుమార్ మాజీ ఎంపీ అమలాపురం,అకుమారి మురళి ఫిలిస్ ఐఎఎస్,దాక్టర్ జె.వి.రాజు జాతీయ అధ్యక్షులు దళిత సేన రాబోతున్నారని, అలాగే దమ్మ దీక్ష నాచారే లాయర్ కరి మరియు గౌతమ భరేరావు వారిచే ఆమ నా-సామ నా కార్యక్రమము, బహిరాన గడ్డల గల్లాల అశోక్ మరియు పాటమ్మతో రాంబాబు సంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నమని వారు తెలిపారు.

కావున ప్రతి ఒక్కరు అధిక సంఖ్యలో పాల్గొని మహనీయుల జయంతిని విజయవంతం చేయలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ కమిటీ కన్వీనర్ నిరడి ఈశ్వర్, ప్రధాన కార్యదర్శి పరిమ కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులు సింగడి పాండు,నిరడి రవికుమార్, వాగ్మారే సూర్యకాంత్, మచ్చూరి గంగాధర్, జోగ్గర మోహన్, బి.సి.నాయకులు రాజేశ్వర్, ఉపాధ్యాయుడు కిషోర్, తదితరులు, పాల్గొన్నారు.

పార్లమెంటరీ పంథాను తిస్కరించి..

విప్లవోద్యమ నిర్మాణం చేపట్టిన దినంగా పాటించాలి: ప్రజా పంథా

ఆర్మూర్, ఏప్రిల్ 22 (యుదార్థవాది) CPI ML ప్రజా పంథా సబ్ డివిజన్ కమిటీ అధ్యర్యంలో మహాపొర్నాయుడు లెనిన్ 153 వ జయంతి. కుమార్ నారాయణ భవన్‌లో పరిసరాలను అందిన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సదర్భంగా CPI ML ప్రజా పంథా డివిజన్ కార్యదర్శి బి దేవరం, సబ్ డివిజన్ కార్యదర్శి బి కిష్టన్ మాట్లాడుతూ మన దేశంలో 1925లో కమ్యునిస్టు పార్టీ ఏర్పడింది మరో రెండేళ్లలో తత జయంతిని జరుపుకోవాలి వుంది. దేశంలోకమ్యునిస్టు పార్టీ కార్మిక,కర్షక, పీడిత వర్గ పొక్షళ్లలో పేరిగి ఎదిగింది నిర్మంధాలు, అంక్షల మధ్య ధృఢంగా నిలబడింది. కుట్ర కేసులను, జైళ్ళను ఎదుర్కొన్నది. వేలాది మంది కమ్యునిస్టు విప్లవోద్యమంలో అసువులు బాసారు. ఉరికంబలాను ఎక్కారు జైలు గోడల మధ్య ఉపిరి వదిలారు. ఎంకౌంటర్లు, భూస్వామ్య ధనస్వామ్య గుండాల దాడులలో నేలకొరిగారు. 1969 రివిజనిజం మీద, పార్లమెంటరీ పంథాకు వ్యతిరేఖంగా విప్లవకారులు ఒక పార్టీగా సీపీఐ యంఎల్‌ను ఏర్పరచుకున్న రోజు. ఆయితే ఈ విప్లవోద్యమం మత్ వాదం, అతివాదంకు గురయింది. ముఖ్యంగా అతివాద అరాచకవాదంతో దెబ్బతిన్నది. నైనా పంథాను మళ్ళీకి మళ్ళీ అమలు చేయాలని ప్రయత్నించి విఫలమయ్యాంది. అలాగే సమకాలీన భారతీయ సమాజంలో పచ్చి మితవాద అభివృద్ధి నిరోధక శక్తులు కనీస బాధ్యతా ప్రజాస్వామిక ఎన్నికల చుట్టూ తిరుగుతూన్నాయి. మతోన్మాదం ఫ్యాషిస్టిజం వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. దేశంలో ప్రజాస్వామిక హక్కుల రక్షణకు బక్క కాబాల్సిన అవసరం వుది అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ నాయకులు రాజూర్, గంగన్న రాజన్న, నరేందర్ దుర్గా ప్రసాద్ పద్మ, లక్ష్మి, ప్రజా సంఘాల నాయకులు నజీర్, నిఖిల్, సంతోష్, వంశీ,సిద్దు రోజా రాజు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని సన్మానిస్తూ స్త్రీ హక్కుల సదస్సు సక్సెస్

నిజామాబాద్, ఏప్రిల్ 23 (యుదార్థవాది) "విద్రోహి సాంస్కృతిక చల్వాల్- మహారాష్ట్ర" ఆధ్వర్యంలో రాజ్యాంగ సన్మానంలో మహిళల హక్కుల పరిషత్ అదివారం రోజుజంక ముంబై దాదర్లోని మరాఠీ గ్రంథ సంగ్రాలయంలో నిర్వహించారు. ఉద్బాటనలుగా ప్రఖ్యాత రచయిత్రి ఉర్మిల పవార్, ప్రారంభ ఉపన్యాసకులుగా ప్రొఫెసర్ ప్రతిమా పర్దేశి (పూణే), సెషన్ కు అధ్యక్షులుగా దాక్టర్ వందన మహిజన్ వహించారు. రెండవ సెషన్ లో సమింధన్ సంస్థతో మరియు మహిళల హక్కులు అనే అంశంపై ప్రొ. సింధు రాంటికే (ఉద్గిర్),గర్ల్ కమిటా పాటిల్ (ఖల్గాన్) లు మాట్లాడగా ప్రొ. ఆశాలత కాంబ్లే అధ్యక్షత వహించారు. మూడవ సెషన్ లో ద్రేమేకు కులపతాకు కంపటి- మహారాష్ట్ర ప్రభుత్వపు కుట్రలు అనే అంశంపై దీపాలి టెండుల్కర్, సరితా పవార్ (సింధూదుర్గ జిల్లా), దాక్టర్ రెహనా బేగ్, కల్పన మలియే (కంకాన్) వక్తలు మాట్లాడగా ప్రొ. సాయి కాశార్ అధ్యక్షతగా వ్యవహరించారు. అనంతరం ఓపెన్ సెషన్ కు ప్రొ. శామల్ గరుడ్ అధ్యక్షత వహించారు. చివర్లో స్త్రీలు ఎదుర్కొంటున్న ఆరు సమస్యలపై వ్యాస రచనలు జార్నారు. ఈ సందర్భంగా ప్రతిమా మాట్లాడుతూ కులవర్గ పురుషాధిపత్య సమాజంలో మొదలు దోపిడికి గురైయేది మహిళ వర్గం. నూతన విద్య విధానం వల్ల నష్టపోయేది కూడా ప్రథమంగా ఆడ జాతియే. అయితే పీటాన్నింటికి విరుద్ధంగా పోరాటం చేయాల్సిన అవసరముందని ఆమె పిలుపునిచ్చారు. దా.వందన మాట్లాడుతూ ఇలాంటి సెషినర్లు ప్రతి జిల్లాలో ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆరంభం చివర్లో మహిళ సాంస్కృతిక దళం వారు పాటలతో ఉత్తేజగీంచారు.

అంబేద్కర్ విగ్రహానికి నివాళులు

మల్కాజ్గిరి, ఏప్రిల్ 23 (యుదార్థవాది) పద్మశ్రీ నల్లా రవికుమార్ స్థాపించిన ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ మల్కాజిగిరి శాఖ ఇంచార్జి ఎం.దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం మల్కాజ్గిరి, ఆనంద్ బాగ్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల కార్యక్రమమను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు ఎన్.వినయ్ దంపతులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ సభ్యులు, ఎన్.వినయ్ దంపతులను సన్మానించి, రాజ్యాంగ పీఠికను వారికి అందజేశారు.

చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు వెలువెత్తుతున్న విరాళాలు

ఎడవల్లి, ఏప్రిల్ 23 (యుదార్థవాది) ఎడవల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న హిందూ సామ్రాట్ శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠపన కొరకు కొండం రాజా గౌడ్ 5116/- విరాళం ఇవ్వడం జరిగింది, అలాగే కురుమ అంజయ్య 5116/- విరాళం, డీ. కిష్ణా గౌడ్ 2001/- విరాళం, కొండం శ్రీనివాస్ గౌడ్ 2001/- విరాళం,కె.శంకర్ (కుమ్రేట్) 2501/-విరాళం, సాలూరు సతీష్ 2501/- విరాళం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా చత్రపతి శివాజీ కమిటీ సభ్యులు ప్రతి ఒక్కరికి పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడవల్లి ఛత్రపతి శివాజీ కమిటీ సభ్యులు పల్లెపూల శ్రీనివాస్, సిరిసెట్టి సంతోష్ పి.గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ ఎంఎల్ ప్రజాపంథ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం జయప్రదం చేయండి

ఎడవల్లిం, ఏప్రిల్ 23 (యుదార్థవాది) : ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా భూమి స్థలం ఉన్నవారికి కేంద్ర ప్రభుత్వం ఐదు లక్షలు రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు మొత్తం 10 లక్షల రూపాయలను గృహ నిర్మాణాలకు అందచేయాలని, స్వంత స్థలము లేక, అద్దె ఇండ్లలో జీవనం కొనసాగిస్తున్న అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ పరంగా స్థలాలు అందచేయాలని, డబల్ బెడ్ రూములు అందించాలని, రేషన్ కార్డు లేని వారందరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని., ఏటీటీతో పాటు పలు సమస్యల పరిష్కారంలో భాగంగా జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నాం. ఈ ధర్నాకు జిల్లాస్థాయిగా ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని అఖిల భారత ప్రగతీల రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గమ్మడ గంగాధర్ పిలుపునిచ్చారు.

అభివృద్ధిపై చర్చించడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధం

- మంత్రి ప్రశాంత్ రెడ్డికి సూటిగా సవాల్ విసిరిన మానాల మోహన్ రెడ్డి
- స్థలం సమయం మీరే చెప్పండి బహిరంగ చర్చకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉంది.

మెూర్తాడ్, ఏప్రిల్ 21 (యుదార్థవాది) మండలం దోన్ పాల్ గ్రామంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాములు మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో నిర్వహించిన పాక్ సే పాక్ జోడో కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి పాల్గొని కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసి ఇంటింటికి తిరుగుతూ రాహుల్ గాంధీ గారి సందేశాన్ని పంపిణీ చేసి ఉపాధి హామీ కూలీలతో ముచ్చటించారు.ఆ తర్వాత దోన్ పాల్ గ్రామంలో పత్రిక సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ఇటీవల భదాద్రీ గూడెం లో మంత్రి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ 50 సంవత్సరాల లో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి కంటే 8 సంవత్సరాలలో నేను నాలుగింతలు ఎక్కువగా అభివృద్ధి చేశానని, ఇది తప్పని నిరూపిస్తే ఎన్నికలలో పోటీ చేయనని మంత్రి ప్రశాంత్ రెడ్డి పరోక్షంగా ప్రతిపక్షాలకు సవాల్ విసిరారని, ఆ సవాలును జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా స్వీకరిరించడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని మంత్రి ప్రశాంత్ రెడ్డికి మానాల మోహన్ రెడ్డి సూచించారు,బాల్కొండ నియోజకవర్గంలో మంత్రి ప్రశాంత్ రెడ్డి కమిషన్ల కోసం చేసిన రోడ్లు మెట్లు దాన్యగ నిర్మాణాలే అభివృద్ధి అనుకుంటే అది కేవలం ప్రశాంత్ రెడ్డి రాజకీయ అవసర్యతకు నిదర్శనమని ఆయన తెలియజేశారు.నియోజకవర్గ అభివృద్ధి అంటే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరచడంతో పాటు విద్యావైద్య రంగంలో సదుపాయాలు కల్పించాలని, నిరుదోగ్యులకు ఉద్యోగాలు కల్పించాలని, పేద ప్రజలకు ఉండడానికి పీరు అన్న డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ఇవ్వాలని, నిత్యవసర వస్తువుల ధరలను సామాన్యుడికి అందుబాటులో ఉండే విధంగా నియంత్రణలో ఉంచాలని, రైతాంగానికి అవసరమైన అన్ని సదుపాయాలను అందుబాటులో ఉంచాలని ,అంతేకాకుండా టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు రైతంగానికి రుణమాఫీ గాని, 57 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ ఇప్పించడం కానీ దీని ద్వారా ప్రజలు ఆనందపడినప్పుడే నియోజకవర్గ అభివృద్ధి చెందినట్టని మంత్రి ప్రశాంత్ రెడ్డికి మానాల మోహన్ రెడ్డి హితవు పలికారు. గతంలో కాంగ్రెస్ పార్టీ నిర్మించిన బీటీ రోడ్లపై దాంబర్ పోసి దానిని ప్రశాంత్ రెడ్డి అభివృద్ధి అనుకుంటున్నాడని, కానీ ఆయన దాంబర్ పోసిన రోడ్లను మట్టి రోడ్డు నుండి మెటల్ రోడ్డుగా మెటల్ రోడ్డ నుండి బీటీ రోడ్డుగా కాంగ్రెస్ పార్టీ చేసిన సేవను ప్రశాంత్ రెడ్డి మర్చిపోవడం దురదృష్టకరమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు విద్యారంగంలో ఉపాధ్యాయులను నియమించిందని, ప్రతి సంవత్సరం ఉద్యోగాల భర్తీ చేసిందని, ప్రతి గ్రామంలో విద్య కోసం గడులు నిర్మించిందని ,ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించింది అని, కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిపై చర్చకు మేము సిద్ధంగా ఉన్నామని ,ప్రశాంత్ రెడ్డి సమయం స్థలం నిర్ణయించి చెప్తే బహిరంగ చర్చకు సిద్ధమని మానాల మోహన్ రెడ్డి అన్నారు. ప్రశాంత్ రెడ్డి కేవలం తన కమిషన్ల కోసమే పనులు చేశారని అంతేగాని ప్రజల సంతోషం కొరకు దీర్ఘకాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఏమి చేయలేదని కాంగ్రెస్ పార్టీ స్పష్టంగా ఆరోపిస్తుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పనుపు పరిశోధన కేంద్రం నిర్మిస్తే టిఆర్ఎస్ ప్రభుత్వం దానిని ముందుకు తీసుకెళ్లలేదని, కేంద్ర ప్రభుత్వం పసుపు బోర్డు ఇస్తున్నప్పుడు కేసీఆర్ వాళ్ళేంది ఇచ్చేది మనమే పెర్మిషన్ చేసుకుంటామని అన్నారు కానీ ఈరోజు వరకు కాంపౌండ్ వాల్ తప్ప ఇప్పటివరకు పునాది వేసింది లేదని, ప్రశాంత్ రెడ్డి దీనిని ఎందుకు ముందుకు తీసుకువెళ్లడంలో విఫలమయ్యాడని మానాల మోహన్ రెడ్డి ప్రశ్నించారు. ఇంకా చాలా విషయాలపై బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నాం కాబట్టి స్థలాన్ని సమయాన్ని నిర్ణయించి చెప్తే బహిరంగ చర్చకు వస్తామని మానాల మోహన్ రెడ్డి సవాల్ విసిరారు. కృత్రిమ అభివృద్ధిని చూపించి ప్రశాంత్ రెడ్డి తిరిగి ఓట్లు అడిగే ప్రయత్నం చేస్తున్నాడని ఇక టిఆర్ఎస్ నాయకుల మాటలు చెల్లవని, రేపు నాపై నీ అనుచరులతో పత్రిక సమావేశాలు పెట్టి సమయాన్ని వృధా చేయకుండా బహిరంగ చర్చకు సిద్ధం కావాలని చేయుల ప్రశాంత్ రెడ్డికి మానాల మోహన్ రెడ్డి సూటిగా సవాల్ విసిరారు.ఈ కార్యక్రమంలో కమ్మర్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు రవి, జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షులు వేణు రాజ్ ,మెూర్తాడ్ నాయకులు రొక్కు మురళి, రంజిత్ ,మహిపాల్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరసయ్య, రాజశేఖర్,సుదర్శన్, ఆనంద్, దేవేందర్, రాజేశ్వర్, నవీన్, మెూర్తాడ్ గ్రామ అధ్యక్షుడు అశోక్, రాకేష్, దోన్ పాల్ గ్రామ అధ్యక్షుడు రవి, రాజ్ కుమార్, సాయి ప్రసాద్, శిరత్, తరుణ్, రాజన్న, మల్యం, నరేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట, ఏప్రిల్ 23 (యదార్థవాది) రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామానికి చెందిన టిఆర్ఎస్ (బీఆర్ఎస్) నాయకులు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం పెద్ద ఎత్తున పార్టీలో చేరడం జరిగింది. చేరిన వారిలో పుల్లూరి సంతోష్ గౌడ్ బి ఆర్ ఎస్ యూత్ డైరెక్టర్ కనకాల నాంపల్లి బొంత నాగరాజు ఉరడ మహేష్ చేపయల సంతోష్ జక్కుల దేవరాజు మత మల్లారెడ్డిపేట్, నాగుల చందు, బిట్ల మురళి కాతుర గిరీష్, మద్దుల ప్రవీణ్ రెడ్డి, మంద సాయి, ఉరడ చిన్న మహేష్, నాగరాజు, బిట్లపి దేవేందర్, ఉరడ సాయి కృష్ణ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కేకే మహేందర్ రెడ్డితో పాటు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు యండి హబిబ్ మండల నాయకులు గంగి స్వామి,లచయ్య ఒరుగంటి సర్పంచులు, రాచ చంద్రారెడ్డి,పిల్లలి గౌడ్,యాదుల్లా తదితరులు పాల్గొన్నారు.

మణికొండలో బిఆర్ఎస్ జండా పండుగ

మణికొండ, ఏప్రిల్ 23 (యదార్థవాది) మణికొండ పురపాలక సంఘ పరిధిలోని భారత రాష్ట్ర సమితి పార్టీ అంతర్గత సమావేశంలో ఈ నెల 25వ తేదీన జరుపబోయే ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో భాగంగా మణికొండ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో జెండా పండుగ ఘనంగా నిర్వహించాలని అనంతరం రాష్ట్ర పార్టీ ఆదేశాల సారం స్థానిక శాసన సభ్యుడు టి.ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో మైలార్దేవపల్లి దుర్గానగర్ లో తలపెట్టిన ఆత్మీయ సమ్మేళన బహిరంగ సభకు తండోప తండాలుగా తరలి వెళ్లాలని మాజీ ఎంపిపి తలారి మల్లేశ్ ముదిరాజ్ బిఆర్ఎస్ పార్టీ షోర్ లీడర్ కే.రామకృష్ణ రెడ్డి అధ్యక్షుడు శ్రీరాములు సూచించడం జరిగింది తెలిపారు.ఈ సమావేశంలో స్థానిక కౌన్సిలర్లు పార్టీ నాయకులు మహిళా నాయకురాల్లు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ బెట్టింగ్ ముఠా అరెస్ట్

13 లక్షల నగదు సెల్ ఫోన్లు స్వాధీనం

రాజేంద్రనగర్, ఏప్రిల్ 23 (యదార్థవాది) : రాజేంద్రనగర్ నియోజకవర్గం ఐపీఎల్ 20-20 క్రికెట్ మ్యాచ్ పై బెట్టింగ్ నిర్వహిస్తున్న స్థావరంపై మైలార్దేవుపల్లి పోలీసులు దాడులు నిర్వహించారు.రాజేంద్రనగర్ ఎసిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఎసిపి గంగాధర్ వివరాలను వెల్లడించారు. ఎసిపి మాట్లాడుతూ ఖమ్మం ప్రాంతానికి చెందిన ప్రధాన నిందితుడు రవితేజతో పాటు బైజాగ్‌కు చెందిన మనోజ్‌లను అరెస్ట్ చేసి వారివద్ద నుంచి 13 లక్షల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు.ఇదే కేసుకు సంబంధించి గతంలో ఒకరిని అరెస్ట్ చేయగా మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు ఏసీపీ గంగాధర్ తెలిపారు.క్రికెట్ బెట్టింగ్ లో పాల్గొని లక్షలు పోగొట్టుకుంటున్న యువత చెడు మార్గాల బారిన పడకుండా తల్లిదండ్రులు తగినజాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మైలార్దేవుపల్లి ఇన్స్పెక్టర్ మధు సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయానికి సహకారం: నరేందర్ రెడ్డి

మణికొండ, ఏప్రిల్ 23 (యదార్థవాది) లైబ్రరీకి కావలసిన అన్ని సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉంటానని మణికొండ మున్సిపల్ వైస్ చైర్మన్ కే.నరేందర్ రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధి పంచవటి కాలినీలోని గ్రంథాలయానికి మున్సిపల్ వైస్ చైర్మన్ కే.నరేందర్ రెడ్డి పుస్తకాలు లైబ్రరీలో అవసరమైన వస్తువులు అందజేశారు.ఈ కార్యక్రమములో ఆల్ కాలనీస్ ఫెడరేషన్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ పంచవటి కాలని సంక్షేమ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

మండల అభివృద్ధి అధికారి ఎం.రమేష్

తాండూరు, ఏప్రిల్ 23 (యదార్థవాది) బషీరాబాద్ మండల కేంద్రంలోని మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలోని సమావేశపు మందిరంలో ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్ అధ్యక్షతన నేడు సోమవారం సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి సమావేశానికి మండల స్థాయి అధికారులు పూర్తి సమావారంతో విధిగా సకాలంలో సమావేశానికి హాజరు కావాలని మండల అభివృద్ధి అధికారి రమేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని సర్పంచ్లు, ఎంపీటీసీలు సమావేశానికి హాజరై సర్వసభ్య సమావేశానికి విజయవంతం చేయాలని వెల్లడించారు.

బిఆర్ఎస్ గద్దె కూల్చివేత..

దోషులను శిక్షించాలని బిఆర్ఎస్ డిమాండ్

ముస్తాబాద్, ఏప్రిల్ 23 (యదార్థవాది) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గద్దెను ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు రేపాక బాలనర్సయ్య ఆధ్వర్యంలో మండల ప్రజా ప్రతినిధులు గద్దెను పరిశీలించారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సురేందర్ రావు, గ్రామశాఖ అధ్యక్షుడు బాలనర్సి, ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండు రోజుల్లో ప్లీనరీ సమావేశం ఉండడంతో గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీ గద్దెలను నిర్మించడం జరిగిందని, బిఆర్ఎస్ పార్టీకి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక బిజెపి పార్టీ నాయకులు గద్దెలను కూల్చడం సమంజసం కాదన్నారు.దమ్ముంటే ప్రజాక్షేత్రంలో పోరాడాలని,ప్రజల మనసును గెలవాలన్నారు. ప్రజాస్వామ్యంలో అనేక రకాల పార్టీలు ఉంటాయని,అన్ని పార్టీలను గౌరవించడం నేర్చుకోవాలన్నారు.గద్దెలను కూల్చడం,కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెట్టే దేశంలో అధికారంలోకి రావడం బిజెపికి చెల్లిందని,ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరావృతం అయితే చర్యకు ప్రతి చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గౌతంరావు, జెడ్పిటిసి గుండం నర్సయ్య,సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి,రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్,పార్టీ పట్టణ అధ్యక్షుడు నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు కొమ్ము బాలయ్య,సర్పంచ్ పాషా, పార్టీ శ్రేణులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంస్కార హీనుడు రేవంత్ రెడ్డి

రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

ఈటలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

ఉప్పల్, ఏప్రిల్ 23 (యదార్థవాది) నిఖార్సయిన ఉద్యమకారుడు ఈటల రాజేందర్ పై సంస్కార హీనుడు రేవంత్ రెడ్డి అమ్మ, అబ్బ అంటూ పరుష పద జాలంతో అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఈటల అభిమానులు, యువకులు అంబేద్కర్ విగ్రహం, ఉప్పల్ సర్కిల్ వద్ద రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైజింగ్ యూత్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు గద్దల సాయి కిరణ్ మాట్లాడుతూ ఓటుకు నోటులో అడ్డంగా దొరికి రాజకీయాలను భ్రష్టు పట్టించిన చరిత్ర నీది ఈరోజు నువ్వు నీతి, నిజాయితీ గురించి మాట్లాడటం హాస్యాస్పదం అన్నారు. విలువల లేని రాజకీయాలను మార్చుకోకపోతే తెలంగాణా ప్రజలు నిన్ను నీ పార్టీని ఛరపంపాకారనికి తొక్కి మీకు బుద్ధి చెప్పారని,విలువలు మరిచి వ్యాఖ్యలు చేస్తే ఖబర్దార్ నీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే మల్కాజిగిరిలో మళ్లీ పోటీ చేసి గెలిచి చూపించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టి ఆర్ జై ఎఫ్ నాయకులు రాగి వెంకట్ రెడ్డి సుదర్శన్ రెడ్డి, ఆవుల సుధాకర్, గుడురుండ్ల వెంకటేష్, గడ్డం వెంకట్ సాయి, రఘు రెడ్డి, నవీన్ రెడ్డి, దారం వెంకటేష్ గుప్తా, సంపత్ కుమార్, టి ఆర్ జై ఎఫ్ ఉస్మానియా యూనివర్సిటీ నాయకులు కటుకూరి రాంబాబు, తెలంగాణ సంపత్, గడ్డం నరేంద్ర కుమార్, నవీన్ రెడ్డి,శివా రెడ్డి, సతీష్, జగన్, మనోహర్, పవన్, సంతు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పాత్రికేయుల.. కడుపు కొట్టే పనులు మానాలి

- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి
- వృత్తి గౌరవం పెరిగేలా ప్రవర్తన కలిగి ఉండాలి
- జర్నలిస్టులకు అండగా ఏపీఎంఎఫ్

తిరువళ, ఏప్రిల్ 23 (యదార్థవాది) : రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న జర్నలిస్టుల సమస్యలను తాము ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆ సమస్యల సాధనలో ముందుంటామని తిరువళి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి పేర్కొన్నారు.అదివారం తిరువళిలోని ఓ ప్రైవేట్ కళ్యాణ మండపంలో ఆంధ్ర ప్రదేశ్ మీడియా ఫెడరేషన్(ఏపీఎంఎఫ్) తిరువళ జిల్లా మహాసభ జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి మాట్లాడుతూ సమాజంలో విలువలతో కూడిన జర్నలిస్టులు ఎందరో వున్నారని అన్నారు.అయితే జర్నలిస్టుల జీవితాలు మాత్రం అతకుల బోతకుల మధ్య జీవితాలు కొనసాగిస్తున్నారని అవేదన వ్యక్తంచేశారు.జర్నలిస్టులు సమస్యల పట్ల తనకు తొలి నాళ్ళ నుంచి పూర్తి అవగాహన ఉందని చెప్పారు. ఏ వార్త వల్ల ఎటువంటి లాభ నస్టాలు ఉంటాయో తప్ప రాజకీయ పార్టీలకే ఎరుకని గుర్తు చేశారు. ఈ విషయంలో తనకు రాజకీయ గురువు,ఆదర్శ మూర్తి స్వర్గీయ వై యస్ రాజశేఖర్ రెడ్డి నుంచి చాలా విషయాలు నేర్చుకున్నానని కొన్ని అనుభవాలను పాత్రికేయులతో మచ్చటించారు. ఈ సందర్భంగా మరో ముఖ్య అతిథి రాయల నీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీవారి పాదాల చెంత తిరుపతి జిల్లా జర్నలిస్టుల మొదటి మహాసభ జరుపుకోవడం,అందుకు తనను పిలవడం అనందంగా ఉందని చెప్పారు. జర్నలిస్టుల సమస్యల కోసం,ముఖ్యంగా ఇంటి స్థలాలు, హెల్త్ కార్డులు,విద్యా విషయాల్లో తాను ముందుంటానని తెలిపారు. ఈ సందర్భంగా మహాసభకు అధ్యక్షత వహించిన మీడియా ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఢిల్లీ బాబు రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిన్న చూపు చూస్తున్నాయని అన్నారు.ముఖ్యంగా పాత్రికేయుల క్రేయస్సు కోసం ప్రభుత్వాలు చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు తూన్నమని విమర్శించారు.ముఖ్యంగా జర్నలిస్టులు స్వేచ్ఛగా వార్తలు రాసే పరిస్థితులు లేవని అన్నారు.అలాగే పాత్రికేయ వృత్తి అంటే నేడు గౌరవ మర్యాదలు తగ్గే పరిస్థితులు కొందరు సృష్టించారని చెప్పారు.ఈ మహాసభలో ఐజేయు జాతీయ ఉపాధ్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాస్,జాతీయ సభ్యులు సీ బీ మొహమ్మద్ రావు రాజేశ్వర్ రావు ఏపీఎంఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బబీ రామరాజు,జిల్లా అధ్యక్షులు కోలా లక్ష్మీపతి తదితరులు ప్రసంగించారు. తొలుత ఈ మహాసభలను ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ మహాసభ సందర్భంగా దివంగత సీనియర్ జర్నలిస్ట్ పాశం జగన్నాథ నాయుడు చిత్ర పటం వద్ద ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, జర్నలిస్టులు శ్రద్ధాంజలి ఘటించారు.

అధైర్య పడవద్దు.. నష్టపరిహారం అందిస్తాం

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ శశాంక

మహబూబాబాద్, ఏప్రిల్ 23 (యదార్థవాది) అకస్మాత్తుగా వచ్చిన ఈదురు గాలులు,అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుందని జిల్లా కలెక్టర్ శశాంక అభయమిచ్చారు. ఆదివారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి శుక్రవారం రాత్రి ఈదురు గాలులతో అకాల వర్షం, ఆకస్మికంగా కురవడంతో నష్ట పోయిన రైతులకు నష్టపరిహారం మంజూరుకై సత్వరమే నివేదికలు అందించేందుకు అధికారులతో లిఖి కాన్ఫెరెన్సు నిర్వహించాం. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఆదేశిస్తూ ఆరుగాలం కష్టించి పండించిన పంట వర్షపు నీటికి కొట్టుకుపోవడం, కోతకొచ్చిన మామిడి పంట నేలరాలి పోవడంతో రైతులకు అధికారులు అండగా నిలిచేందుకు నివేదికలు త్వరితగతిన రూపొందించి ఇవ్వాలన్నారు. జిల్లాలో మరిపెడ, నెల్లికుదురు, నర్సింహులపేట, చిన గూడూరు మండలాలలో ఎక్కువగా పంట నష్టం జరిగినట్లు సమాచారం ఉందన్నారు. వ్యవసాయ సంబంధిత అధికారులందరు క్షేత్రస్థాయిలో పర్యటించి పంటలను సందర్శించి వాస్తవ నివేదికలు సమర్పించాలన్నారు. పంటను కోల్పోయిన రైతుకు ధైర్యం చెప్పాలన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీఓలు కొమరయ్య, రమేష్, జిల్లా వ్యవసాయ అధికారి చత్రు నాయక్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సూర్యనారాయణ వివిధ మండలాల తహశీల్దార్లు పాల్గొన్నారు.

గోల్కొండ, ఏప్రిల్ 23 (యదార్థవాది) గోల్కొండ డివిజన్ జైస్వాల్ గార్డెన్ లోని మైసమ్మ అమ్మ వారి దేవాలయం ఎనిమిదవ వార్షికోత్సవ వేడుకల్లో డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలందరినీ చల్లగా చూడాలని మనస్సూర్తిగా అమ్మవారినికోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ప్రసన్నాంజనేయులు, రామా గౌడ్, వెంకటేష్ గౌడ్, రవీష్ గౌడ్, యాదవ రెడ్డి, ఉమేష్, శ్రీనివాస్, స్వామి గౌడ్, నరేష్, జె శ్రీనివాస్ గుప్తా, స్వామి గౌడ్ సత్యనారాయణ, శ్రీనివాస్ దారి, దిలీప్ గౌడ్, మధుసూదనాచారి, రాకేష్, నరేష్ గౌడ్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం అధ్యక్షునిగా కృష్ణ

గోల్కొండ, ఏప్రిల్ 23 (యదార్థవాది) అంబర్ పేట నియోజకవర్గం పద్మశాలి సంఘం నూతన అధ్యక్షునిగా వర్రల కృష్ణ ఎన్నికయ్యారు. ఆదివారం గోల్కొండ లోని మేదర సంఘం భవనంలో జరిగిన సంఘం ఎన్నికల్లో ఆయన తన ప్రత్యర్థి పగిడిమర్రి హరి పై 12 ఓట్లతో విజయం సాధించారు. మొత్తం 42మంది ఓటు హక్కు వినియోగించుకోగా, వర్రల కృష్ణకు 27 ఓట్లు రాగా, హరికి 15 ఓట్లు వచ్చాయి. 12 ఓట్ల మెజార్టీతో కృష్ణ విజయం సాధించారు. ఎన్నికల అధికారిగా హైకోర్టు న్యాయవాది, ప్రొఫెసర్ తాటికొండ వెంకట రాజయ్య వ్యవహరించారు. ఈ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు కత్తుల సుదర్శన్ రావు ఎన్నిక పత్రాన్ని వర్రల కృష్ణకు అందజేశారు. డాక్టర్ మార్త రవీష్, ఎనుగంటి నరేందర్, ఏ అంజయ్య, పుట్ట పాండురంగయ్య, బి.అశోక్‌లు సమన్వయకర్తలుగా వ్యవహరించారు. అసోసియేషన్ ప్రతినిధులు చిలుక శివకుమార్, నక్క రమేష్, జి.సత్యయ్య ,చిప్ప శ్రీనివాస్, టి నరేందర్, ఏలే గోవర్ధన్, జయసింహా, జి మల్లేష్, రచ్చ శ్రీనివాస్, ఈ.ధనుంజయ, వివిధ డివిజన్ అధ్యక్షులు చిలువేరు యాదగిరి, పి.మధుసూదన్, కే శ్రీనివాస్, కైరం కొండ గట్టయ్య, కే.శ్రీకాంత్, పి.దామోదర్, కోట వెంకటేష్, టి.రఘునాథ్, ఏ.రాములు, గంజి.వెంకటరమణ, కమల్, భోగ స్వామి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఉప్పల్, ఏప్రిల్ 23 (యదార్థవాది) విద్యుత్ మరమ్మత్తులు నేషనల్ హైవే పై పిఖ్లింగ్ పనుల కారణంగా ఈ నెల 24 వ తేదీ సోమవారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏతి దొంతుల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. బోడుప్పల్ 11 కెవి ఫీడర్, 33/11 కెవి ఉప్పల్ సబ్ స్టేషన్, ఘట్కేసర్ 11 కేవీ, ఆదర్శనగర్ 11 కెవి సిటి ఎఫ్ 11 కె.వి ఫీడర్ పరిధి పరిధిలోని భగత్ నగర్, కుమ్మట బస్తి, అన్నపూర్ణ కాలనీ, బీరప్ప గడ్డ, న్యూ భగత్ నగర్, కావేరి నగర్, ధర్మపురి కాలనీ, శ్రీనగర్ కాలనీ, సాయిరాం నగర్ కాలనీ, శ్రీనివాస్ హైట్స్, ఆపోజిట్, ఆదర్శనగర్, ఆనంద్ నగర్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, గణేష్ నగర్ కాలనీ, ఉప్పల్ మెయిన్ రోడ్, రాచ్ బండ్లపల్లి, గోల్డెన్ కేఫ్ తదితర ప్రాంతాల్లో ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. విద్యుత్ వినియోగదారులు వ్యాపారస్తులు తమతో తమ సిబ్బందితో సహకరించాలని ఏతి దొంతుల శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

వైకుంఠ ధామాన్ని ప్రారంభించండి

నర్సింహులపేట, ఏప్రిల్ 23 (యదార్థవాది) మండలంలోని రామన్నగూడెం గ్రామంలో వైకుంఠధామాన్ని నిర్మించి పూర్తయి ఉన్న ప్రారంభం ఎప్పుడో అంటున్న గ్రామ ప్రజలు. మధ్యతరగతి సామాన్యులు చనిపోతే వ్యవసాయ భూమి లేకశమాన్ని ఏరు, చెరువుల పక్కన చితిపెట్టి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన వైకుంఠధామానికి ప్రారంభం గాక వైకుంఠధామం ముందు నుంచే శవాలను తీసుకుపోయి ఏరు పక్కన అంత్యక్రియలు నిర్వహించడం చాలా బాధాకరం. ఇప్పుడిక్కైనా అధికారులు స్పందించి వైకుంఠధామాన్ని ప్రారంభించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

ప్రయాణికులకు మజ్జిగ అందజేత

కీసర, ఏప్రిల్ 23 (యదార్థవాది) నాగారం మున్సిపల్ పరిధి లోని సత్యనారాయణ కాలనీలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం వేసవి కాలంలో భానుడి ప్రతాపానికి దాహం తీర్చేందుకు స్థానిక ప్రజలు, బస్సులలో ప్రయాణించే ప్రజలకు నాగారం బీఆర్ఎస్ పార్టీ యూత్ నాయకుడు కొక్కుట్ల రాహుల్ రెడ్డి మజ్జిగ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ యూత్ నాయకుడు కొక్కుట్ల రాహుల్ రెడ్డి, రఘు ప్రసాద్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

బాలాపూర్, ఏప్రిల్ 23 (యదార్థవాది) మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఎగల కనకదుర్గ కన్వెన్షన్ హాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చంపాపేట్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 1998-1999సదవత తరగతి బ్యాచ్ శనివారం సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని పాఠశాల మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గురువులు ముక్కుంటా రెడ్డి, అశోకవర్ధన్ రెడ్డి, చంద్రశేఖర్, పాండు రంగారెడ్డి, బలరాం, (ప్రేమకర్, అనితా టీచర్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మహేశ్వర బసవేశ్వరుడి 890వ జయంతిని పురస్కరించుకొని రామచంద్రపురం డివిజన్ పరిధి లోని దీరంగూడ చౌరస్తాలో గల అశ్వదుడా బసవేశ్వరుడి విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 12వ శతాబ్దంలోనే కులం మతం వర్గ వివక్షత లేని సమాజం కోసం అనుభవ మంటపాన్ని ఏర్పాటు చేసి, అన్ని మతాలు ఒక్కటేనని, మనుషులందరూ సమానమేనని చాటిచెప్పిన గొప్ప అభ్యుదయ వాది బసవేశ్వరుడని కొనియాడారు. భవిష్యత్ తరాలకు ఆయన స్ఫూర్తిని అందించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని ట్యాంకు బండ్ పైన బసవేశ్వరుడి విగ్రహాన్ని ఏర్పాటు చేశారని,అదే స్ఫూర్తితో దీరంగూడలో 12 అడుగుల అశ్వదుడా బసవేశ్వరుడి విగ్రహాన్ని వారం రోజుల క్రితం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.కాయమే (శరీరం) కైలాసమని చాటి శ్రమ జీవులకు అత్యంత గౌరవం తీసుకువచ్చారని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పుష్ప సుగేష్, సింధు ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ అంజయ్య, కౌన్సిలర్ నవనీత జగదీశ్వర్, సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్,పీరజైప లింగాయత్ సమాజ ప్రతినిధులు పాల్గొన్నారు.

మసీదు నిర్మాణానికి 50వేల చెక్కు

మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న

రామంతపూర్ ఏప్రిల్ 23 (యదార్థవాది) రామంతపూర్ డివిజన్ శ్రీరామ కాలనీ మజీద్ ఎస్సాన్ మజీద్ మినార్ నిర్మాణానికి 50 వేల రూపాయల చెక్కును మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్న నాగేశ్వరావు, మజీద్ పెద్దలకు అందజేశారు. అలాగే మజీద్ కి సంబంధించి సమస్యలను మేయర్ కు వినతి పత్రం ఇవ్వగా మేయర్ సానుకూలముగా స్పందించి త్వరలోనే మజీద్ కి సంబంధించిన సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మజీద్ పెద్దలు అన్నాన్ జహాంగీర్,అక్బర్ అలాగే బి ఆర్ ఎస్ నాయకులు ఫయాజ్ సమీర్ నమ్మద్ సాలార్ ,షోఏబ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ ప్రహరీ నిర్మాణానికి విరాళం

అమనగల్ ఏప్రిల్ 23 (యదార్థవాది) అమనగల్ మండల తహిల్దార్ పరిధిలోని దక్షిణ చిరువేలులంక గ్రామంలో కొలువుతీరిన శ్రీ అర్గంకి నాంచారమ్మ అమ్మవారి ఆలయ ప్రహరీ గోడ గేటు నిర్మాణానికి శ్రీరామ వెల్డింగ్ సొసైటీ కన్వీనర్ తోట శ్యామ్ కిషోర్ నాయుడు విరాళం అందజేశారు. ఆలయ ప్రాంగణంలో ఆదివారం శ్యామ్ కిషోర్ ఆలయ నిర్వాహకులకు గేటు నిర్మాణానికి నగదు సాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు సనకా రాజా రామ్మోహనరావు, ఈదా బత్తిన వెంకటరమణ, నామన వెంకటేశ్వర రావు, సనకా గోపాలరావు, సనకా సుబ్బారావు, ఐచ్చు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఆలయ నిర్వాణంలో తన వంతు సహకారం అందించిన శ్యామ్ కిషోర్ కు ఆలయ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

బ్యాడ్మింటన్ బహుమతులు

చిలుకానగర్ ఏప్రిల్ 23 (యదార్థవాది) చిలుకానగర్ డివిజన్ లోని అరవ్వనగర్ కాలనీ లో స్పేస్ బ్యాడ్మింటన్ అకాడమీ లో బ్యాడ్మింటన్ టోర్నమెంట్ కి ముఖ్య అతిథులుగా చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల శ్రీ గీత హాజరయ్యారు. స్పేస్ బ్యాడ్మింటన్ అకాడమీ ఓనర్ అభిలాష్ ఏర్పాటు చేసిన బ్యాడ్మింటన్ టోర్నమెంట్ కు హాజరైన ఆమె పోటీలను ప్రారంభించారు. టోర్నమెంట్ ముగిసిన అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి గెలుచుకున్న కళ్యాణ్ , దీప్ కి పెమ్మెంటలో పాటు నగదు పారితోషకాన్ని అందజేశారు.అడేపదంగా రెండో స్థానం పొందిన వారికి పారితోషకంతో పాటు పెమ్మెంటను కార్పొరేటర్ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ క్రీడల వల్ల ప్రతి ఒక్కరికి ఆరోగ్య సమస్యలు రావని, మనసు ఉల్లాసంగా ఉంటుందని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ఇటువంటి టోర్నమెంట్లను ఏర్పాటుచేసే క్రీడాకారులో ఉత్సాహం సంపత్తున్న అభిలాషిని అభినందించారు. ఈ కార్యక్రమానికి బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ మురిరాజ్, జల్లి మోహన్, పెద్ద ఎత్తున క్రీడాకారులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ పుస్తక దినోత్సవం

యాదమంచిలి ఏప్రిల్ 23 (యదార్థవాది) అచ్చు తాపురం శాఖా గ్రంథాలయంలో అదివారం ఘనంగా ప్రపంచ పుస్తక దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అచ్చుతాపురం స్కూల్ 20 మంది విద్యార్థులకో పుస్తక పఠనం చేయించారు. శాఖా గ్రంథాలయం అధికారి కోటేశ్వరరావు మాట్లాడుతూ పుస్తకాలు చదవడం ద్వారా విజ్ఞానవంతులు కావచ్చునని ప్రపంచంలో పుస్తకాలకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ప్రతి ఒక్కరూ పుస్తకాలను చదవాలన్నారు.

చిలుకానగర్ లో పత్తాలేని కార్పొరేటర్

ప్రజా సమస్యలు పట్టించుకోని పాలకులు
కాంగ్రెస్ ఆధ్వర్యంలో
సామాన్యుడి తిరుగుబాటు దీక్ష
ఏ- బ్లాక్ అధ్యక్షులు పరమేశ్వర్ రెడ్డి

చిలుకా నగర్ ఏప్రిల్ 23(యదార్థవాది)చిలుకానగర్ డివిజన్ లో బ్రైనేజిల పొంగుతున్నాయి.. సీసీ రోడ్డు పేరుతో ఉన్న రోడ్డును తవ్వేశారు. అధ్వాన్నంగా మారిన రోడ్డు, దుర్గంధం వెదజల్లుతున్న మురుగులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ప్రజా సమస్యలు పట్టించకోవాల్సిన ప్రజాప్రతినిధులు పత్తాలేరు. దీంతో పాలకుల తీరును ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏ -బ్లాక్ అధ్యక్షులు మందముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సామాన్యుడి తిరుగుబాటు దీక్ష చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రతినిధులు మేకల శివారెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి మాజీ కౌన్సిలర్ కృష్ణ రెడ్డి కంది ఆగి రెడ్డి సీనియర్ నాయకులు బోరంపేట కృష్ణ ముదిరాజ్ బొమ్మనపల్లి సుధాకర్ రెడ్డి చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి బ్లాక్ ప్రధాన కార్యదర్శి నుర్రి మురళి గౌడ్ అతిథి ఆగం రెడ్డి ,బ్లాక్ అర్గనైజింగ్ సెక్రటరీ లూకాస్ ,బ్లాక్ ఉపాధ్యక్షులు గారం లక్ష్మి రెడ్డి ,బ్లాక్ సెక్రటరీ షఫీ ,ఏ -బ్లాక్ ఎస్ సి సెల్ అధ్యక్షులు లింగంపల్లి రామకృష్ణ గారు ,ఏ -బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు అమరేశ్వరి , ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి , చిల్కానగర్ ,ఉప్పల్ ,హబ్సిగూడ నాచారం డివిజన్ అధ్యక్షులు కొంపల్లి బాల్ రాజ్ ,ప్రకాష్ రెడ్డి ,బాకారం లక్ష్మణ్ ,కాలేరు జై సవీన్ ,చిల్కానగర్ డివిజన్ కార్యనిర్వాహక అధ్యక్షులు మందాల రమ సల్లవేల్పి మహేందర్ ప్రధాన కార్యదర్శి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సత్యం ,శమర్ ,ఉప్పల్ అధ్యక్షులు గందికోట గణేష్,మద్ద అంజయ్య, కార్యదర్శి సురేష్ గుప్తా, శంకర్, ఎస్ సి సెల్ నాయకులు పస్తం శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి తూర్పాటి జంగయ్య, ఉపాధ్యక్షులు జగన్ కృష్ణ, కార్యనిర్వాహక కార్యదర్శి పస్తం శ్రవణ్ కుమార్, సంపాదారులు జ్ఞానేశ్వర్,చిన్నస్వామి,శేఖర్, మైనార్టీ సెల్ నాయకులు ఎండి గౌస్, ఎండి షఫీ, మైనార్టీ అధ్యక్షులు మోహినుద్దీన్, ప్రధాన కార్యదర్శి ఖర్నాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి. షఫీర్, ఉపాధ్యక్షుడు అల్తాఫ్, ఉపాధ్యక్షుడు ఆప్రోస్, సెక్రెటరీ ఎండి ఇంజత్, చిలుకనగర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సత్యం,ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ అమర్, చిల్కానగర్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరోస్, రవి కిడక్, సాయి, కేశవ్, శ్రీరామ, భూషణ్, మనీష్ సర్మా, కృష్ణ, ఫనిందర్, బన్నీ, కృష్ణ,రాజు,పాండే, పంకజ్ బబలు మహిళా డివిజన్ అధ్యక్షులు సుశీల ఉప్పల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలమణి కవిత గంజాయి ఇనిత ,బాగ్య లక్ష్మి ,జోతి ,విజయ,రేణుక ,శశ ,స్రవంతల పాల్గొన్నారు.

పరిశ్రమలకు స్వర్గధామం తెలంగాణ

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

అమీన్ పూర్ ఏప్రిల్ 23(యదార్థవాది) పారిశ్రామిక రంగంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న విప్లవాత్మక సంస్కరణల మూలంగా తెలంగాణ రాష్ట్రం జాతీయ,అంతర్జాతీయ పరిశ్రమలకు స్వర్గధామంగా నిలస్తోందని ఏపాట చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.అమీన్ పూర్ మండలం సుల్తాన్పూర్ మెడికల్ డివైస్ పార్కులో శ్రీ బయో ఆస్ట్రెల్కో ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇంటర్నేషనల్ అగ్రి బయోటెక్ సెంటర్ ను ఆదివారం ఎమ్మెల్యే జిఎంకే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం పారిశ్రామిక రంగంలో సాధించిన పురోగతి చిందే, ఈజీ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మూలంగా నూతన పారిశ్రామిక పెట్టుబడులకు తెలంగాణ రాష్ట్రం కేంద్రంగా మారిందన్నారు.ప్రత్యేకంగా ఆసియాలోని అతి పెద్ద పారిశ్రామిక వాడగా పేరుందిన పటాన్ చెరు నియోజకవర్గంలో కాలుష్యర హిత పరిశ్రమల కోసం ప్రత్యేకంగా సుల్తాన్పూర్ లో ఏర్పాటు చేసిన మెడికల్ డివైస్ పార్కులో అంతర్జాతీయ పరిశ్రమలు ఏర్పాటు కావడంతో పాటు,స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. పారిశ్రామిక రంగానికి కావాల్సిన అన్ని మౌలిక వసతులను ఒకే చోట ప్రభుత్వం కల్పిస్తుండంతో, నూతన పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామిక వేత్తలు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. వ్యవసాయ రంగంలో తక్కువ పెట్టుబడితో అత్యధిక దిగుబడి సాధించేందుకు మరిన్ని పరిశోధనలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు. రైతు పండించిన ప్రతి గింజకు మద్దతు ధర అందించడంతో పాటు, రైతు బీమా, రైతు బంధు పథకాల ద్వారా వ్యవసాయ తంగం పడిన్న తక్క కృషి చేస్తున్నారని తెలిపారు.పటాన్ చెరు నియోజకవర్గంలో ఒకవైపు పరిశ్రమలు మరోవైపు సాఫ్ట్వేర్ పరిశ్రమలకు కేంద్రంగా నిలవడం సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ ఇడిటిసి సుధాకర్,పరిశ్రమ వైర్మన్ కె ఆర్ కె రెడ్డి, కాకతీయ యూనివర్సిటీ సైన్స్ విభాగం రిటైర్డ్ డీన్ బహదూర్, యోగి వేమన యూనివర్సిటీ మాజీ ఉప కు పతి అర్జున రామచంద్రారెడ్డి,డైరెక్టర్ నిఖిల్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాజు,సంస్థ నిర్వాంధి పాల్గొన్నారు.

ఆరోగ్యంపై బాలికలకు అవగాహన కల్పించాలి

ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ కలిప్సా

తాండూరు ఏప్రిల్ 23 (యదార్థవాది) ; స్త్రీలలో నెలనెలా జరిగే రక్తస్రావాన్ని రుతు చక్రం, బహిష్టు అంటారని ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ కలిప్సా వెల్లడించారు. ఇది స్త్రీ జాతికి సహజంగా జరిగే ప్రక్రియ అన్నారు. ఈ విషయంలో కౌమార దశ బాలికలు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. తాండూరు పట్టణ కేంద్రంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో సూపరింటెండెంట్ డాక్టర్ దరిపేటి రమిళ కరే ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు సోషారణ ప్రసవాలు చేయడానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా కౌమార దశలో ఉండే బాలికలు ఆరోగ్య విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. 12 సంవత్సరాల నుంచి, 14 సంవత్సరాల వయసులో ఉన్న బాలికలకు నెలసరి ప్రారంభం కావడం సర్వసాధారణం, సహజం. ఈ ప్రక్రియను షుషువతి, రజస్వల కావడం అంటారని, దీనినే వైద్య పరిభాషలో మేనార్క్ అంటారని తెలిపారు. అదే ప్రక్రియ పది సంవత్సరాల ముందు నెలసరి ప్రారంభమైతే ఎర్లీ మేనార్క్ అంటారని అన్నారు. 16 సంవత్సరాల తర్వాత నెలసరి ప్రారంభమైతే లేట్ మేనార్క్ అంటారని వివరించారు. బాలికలకు 15 సంవత్సరాలలోపు నెలసరి ప్రక్రియ ప్రారంభం కాకపోతే ప్రసూతి వైద్య నిపుణుల దగ్గర బాలికలకు సంప్రదించే విధంగా తల్లిదండ్రులు దారిన తీసుకోవాలని సూచించారు. ఎర్లీ మేనార్క్ కి కారణాలు. అధిక బరువు, సర్లైన మాతాదులో వ్యాయామం లేకపోవడం, కొందరికి వంశపారంపరంగా సంభవిస్తుందని తెలిపారు. లేట్ మేనార్క్ కి కారణాలు. పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోకపోవడం, హార్మోన్లు సమతుల్యంగా ఉండకపోవడం, ఎడుగుదల లోపం, వంశపారంపరంగా అలస్యంగా నెలసరి ప్రారంభమవుతుందని తెలిపారు. అసలుకే నెలసరి ప్రారంభం కాకపోవడానికి కారణాలు, గర్భసంచి సమస్య, అండాశయానికి సంబంధించి సమస్యలు ఉండడంతో, హార్మోన్లు సమతుల్యంగా లేక పోవడం తదితర కారణాల వల్ల అసలుకే నెలసరి ప్రక్రియ కాకపోవడం జరుగుతుందని వివరించారు. ఇటువంటి సమస్య ఉన్న బాలికలు తప్పనిసరిగా ప్రసూతి వైద్య నిపుణులను సంప్రదించాలని, ప్రత్యేక వైద్య సేవలు అందిస్తారని వెల్లడించారు. ప్రతి నెల 21 రోజుల నుండి 35 రోజుల లోపు నెలసరి అవడం, ఏడు రోజులో ముగియడం. సర్వసాధారణం 15 రోజులకు ఒకసారి నెలసరి అయి, రక్తస్రావం అధిక మైతే, డాక్టర్లకు సంప్రదించాలన్నారు. కొందరిలో నెల సరికి ముందు విపరీతమైన కడుపు నొప్పి రావడం సహజం,నెలసరి అయిన తర్వాత సైతం కడుపు నొప్పి ఉండే డాక్టర్లను సంప్రదించాలని గుర్తు చేశారు. బాలికలు, చిన్నారుల ఆరోగ్య నియమావళి తప్పనిసరిగా పాటించాలన్నారు. ప్రతిరోజు కొంత సమయం వ్యాయామానికి కేటాయించాలన్నారు. పోషక విలువలు కలిగిన ఆహారం భుజించాలని గుర్తు చేశారు. బాలికలు, చిన్నారుల ఆరోగ్య నియమావళి తప్పనిసరిగా పాటించాలన్నారు. ప్రతిరోజు కొంత సమయం వ్యాయామానికి కేటాయించాలన్నారు. పోషక విలువలు కలిగిన ఆహారం భుజించాలని తెలిపారు. తాజా ఆకుకూరలు, కూరగాయలు, గుడ్డు, ఐరన్, కాల్షియం అధికంగా కలిగిన ఆహార పదార్థాలను తినడం ఉత్తమమైన మార్గమని సూచించారు. కాలానుగుణంగా లభించే పండ్లు తీసుకోవాలన్నారు. బయటి ఆహార పదార్థాలు సేవించాలని హితవు పలికారు. అరు నెలల నుండి సంవత్సరంలోపు ఒక్కసారైనా ప్రసూతి వైద్య నిపుణులను సంప్రదించాలని సూచించారు. జీవన శైలిలో మార్పులు చేసుకుని అందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

దేశవ్యాప్తంగా తెలంగాణ మోడల్

సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత
ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

హయత్ నగర్ ఏప్రిల్ 23(యదార్థవాది) బాధితురాలు నిత్యిత మెరుగైన వైద్య సేవల నిమిత్తం తెలంగాణ ప్రభుత్వం తరఫున రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసీని అందజేసిన ఎల్బినగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి. బిన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధి సాహెబ్ నగర్ మీర్పేట్ జిల్లా జనేయ కాలనీకి చెందిన నికిత గత కొంత కాలంగా మోకాళ్ళ నొప్పుల సమస్యలతో బాధపడుతోంది. బాధితురాలు నిత్యితకు మెరుగైన చికిత్స అందించే విషయంలో సర్లైన అర్థిక స్థితి లేక స్థానిక ఎమ్మెల్యేని ఆశ్రయించిన తండ్రి రాము. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి బాధితురాలి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయడం జరిగింది. రెండు లక్షల యాభై వేల రూపాయలు ఎల్ఓసీ చెక్కు ద్వారా మంజూరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవిరెడ్డి మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు సీయం సహాయనిధి దోహదపడుతుందని అన్నారు. ఈ పథకం అర్థిక మెనులు బాటు లేని పేదలకు ఓగొప్ప వరం లాంటిదని అన్నారు. పేద ప్రజలు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిధి అందగా ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రజల అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి ప్రణాళిక కార్యాచరణ దేశంలోని ఏ రాష్ట్రంలోను కొనసాగడం లేదని గుర్తు చేశారు. తెలంగాణ అభివృద్ధి నమూనాను ప్రజల సహకారంతో అతిత్వరలో దేశవ్యాప్తం చేయనున్నారన్న ఎమ్మెల్యే, ఎల్బినగర్ నియోజకవర్గం అభివృద్ధిని చూసి ఓర్వలేని ప్రతిపక్షాల మాటలు నిరాధారమైనవన్నారు. ప్రభుత్వ పథకాలను అందిపుచ్చుకోవాలని ప్రజలు దళారుల మాటలు నమ్మవద్దని హితువు పలికారు. నియోజకవర్గ ప్రజల సమగ్రాభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో బాధాసాయకులు కార్యకర్తలు బాలిక తండ్రి రాము కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీ ఎన్ వెంకటేశ్వర్లు ఆదివారం నారాయణపేట జిల్లా కేంద్రం లోని హజ్రత్ మహమూద్ వలి బాబా దర్గాని దర్శించుకున్నారు. అనంతరం ఎస్పీ ఉర్సుకు సంబంధించి స్థానిక అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకొని పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయమని పోలీసు అధికారులకు సూచించారు. ఎస్పీతో పాటు సివి రవివాలు, డివిన్ సివి రాచ్ లాల్, పోలీస్ అధికారులు, ముస్లిం మత పెద్దలు ఉన్నారు.

- నారాయణపేట, ఏప్రిల్ 23 (యదార్థవాది)

విష్ణుపురి కాలనీ నూతన కార్యవర్గం

కీసర, ఏప్రిల్ 23 (యదార్థవాది): నాగారం మున్సిపాలిటీ 9వవార్డు విష్ణుపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక కౌన్సిలర్ కొమిరెడ్డి అనిత రెడ్డిహాజరై నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ మాట్లాడుతూ కాలనీ వాసులు చిన్న చిన్న విషయాలకు భేషజాలకు పోకుండా అందరూ కలసికట్టుగా అందరూ ఒకే కుటుంబం సభ్యులుగా సర్దుకుపోతే అభివృద్ధి విషయం లో మా వంతుగా పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని పేర్కొన్నారు. విష్ణుపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ బాడీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడు జగదీష్, ప్రధాన కార్యదర్శి అశోక్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేష్, కోశాధికారి ఉమేష్, వైస్ ప్రెసిడెంట్స్గా వెంకటాచారి, రఘుపతి,జాయింట్ సెక్రెటరీ నాగదుర్గ,టీ చైతన్య,జాయింట్ సెక్రటరీ సి.స్వాతి, ఆర్గనైజేషన్ సెక్రటరీ వి.ప్రవీణ్ వెంగండుల సంపదీ, నలహా దారులుగా శంకర్ రెడ్డి, వీరేశం, కృష్ణమాచార్యులు, ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి, వీరేశం, కృష్ణమాచార్యులు, విజయ శేఖర్, త్రివిక్రమ రావు, అల్లావుద్దీన్, నాగ మస్తాన్,నాగ దుర్గ, మూర్తి, శీను గౌడ్, జ్ఞానేశ్వర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చిన్న వయసులోనే పెద్ద మనసు

బూర్గంపాడు, ఏప్రిల్ 23 (యదార్థవాది) మోరపల్లి బంజరు గ్రామానికి చెందిన శనగ మల్లేష్, అమల దంపతుల ఇద్దరి బాలికలు జాన్సీ, జాహ్నవిలు పుట్టినరోజు సందర్భంగా అదే గ్రామానికి చెందిన పెరుమళ్ళ రమణ అనే మహిళ అనారోగ్యంతో గత కొంతకాలంగా బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఈ చిన్నారులు తన పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు, బంధుమిత్రులు ఇచ్చినటు వంటి డబ్బులను గత కొంతకాలంగా కిడ్నీ బ్యాంకులో దాచుకున్నవో కిడ్నీ బ్యాంకును ఆదివారం ఇచినారుల పుట్టినరోజు సందర్భంగా చిన్నారులు పెరుమాళ్ళ రమణ అనే మహిళకు మెరుగైన వైద్యం కోసం కిడ్నీ బ్యాంక్ ను వితరణ చేయడం జరిగింది. దాత్రత్వం చాటుకున్న చిన్నారుల మనసు బంగారం అంటూ కాలనీ వాసులు,బాధితురాలి కుటుంబీకులు ఇలాంటి పుట్టిన రోజులు ఎన్నో జరుపుకోవాలని చిన్నారులను ఆశీర్వదించి, తల్లిదండ్రులకు కృతజ్ఞత తెలిపారు.

నిజాయితీని చాటుకున్న హెమాం గార్డు

వేమలవాడ, ఏప్రిల్ 23 (యదార్థవాది): శ్రీ బద్రి పోచమ్మలయంలో విధులు నిర్వహిస్తున్న హెమాం గార్డు బుచ్చా నాయక్ కు వరంగల్ కు చెందిన ఓ భక్తురాలు మొక్కులు చెల్లించుకునే క్రమంలో పోగొట్టుకున్న పర్సు దొరికింది.ఈ నేపథ్యంలో సదరు పర్సును ఆలయ అసిస్టెంట్ ఎల్.రాజేందర్‌కు అప్పగించి, పైకిలో అన్నౌన్స్మెంట్ చేయంగా భక్తురాలు వచ్చి అసలాక్షు తెలియజేయగా పర్సును సదరు భక్తురాలికి అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులు హెమాం గార్డు బుచ్చా నాయక్ నిజాయితీని అభినందించగా, భక్తురాలు కృతజ్ఞతలు తెలిపింది.

అబ్దుల్లాపూర్ మెట్ సిఐ గా మన్మోహన్

అబ్దుల్లాపూర్ మెట్, ఏప్రిల్ 23 (యదార్థవాది) అబ్దుల్లాపూర్ మెట్ కొత్త ఇన్స్పెక్టర్‌గా ఏ.మన్మోహన్ అదివారం బాధ్యతలు స్వీకరించారు. సిసిఎస్ ఎల్బీ నగర్ నుండి అబ్దుల్లాపూర్ మెట్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ ఇన్స్పెక్టర్‌గా పనిచేసిన వాసం స్వామి స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ గా వెళ్లారు.

మృతుడి కుటుంబానికి సాయం

అడ్డగూడూరు, ఏప్రిల్ 23 (యదార్థవాది): అడ్డగూడూరు మండల కేంద్రానికి చెందిన పెగడపల్లి వీరస్వామి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందడం జరిగింది. అట్టి విషయం తెలుసుకున్న బాలెల సైదులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి అనంతరం ఆర్థిక సహాయం అంద చేయడం జరిగింది.వారితోపాటు డాక్టర్ వామనచారి పెగడపల్లి విశ్వనాథం రాజాపేట శోభన్ బాబు. తుప్పతి వీరప్ప నాగులపల్లి పాండు. కందుకూరి నరేష్, కందుకూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నవ గ్రామంలో చలివేంద్రం

చిలకలూరిపేట, ఏప్రిల్ 23(యదార్థవాది) ఎడ్లపాడు మండలం, ఉన్నవ గ్రామంలో ఉన్నవ గ్రామ జనసేన పార్టీ నాయకుల కార్యకర్తలు ఏర్పాటుచేసిన మంచినీటి చలవేంద్రాన్ని ప్రారంభించిన ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి తోట రాజ రమేష్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్ కల్యాణ్ గారి ఆశయాలకు అనుగుణంగా పనచేస్తూ ప్రజలకు మంచి చేస్తున్న ఉన్నవ గ్రామ జనసైనికులను అభినందించారు. ఎండలు తీవ్రత దృష్ట్యలో ఉంచుకొని ప్రజలకు మంచినీటి అవసరాలు దృష్ట్యా మంచినీటి చలవేంద్ర ఏర్పాటు చేయటం మంచి శుభ పరిణామం అని అన్నారు. రానున్న కాలంలో నియోజకవర్గ పరిధిలో మంచినీటి చలవేంద్రాలు నియోజకవర్గ పరిధిలో ఏర్పాటు చేయుటం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గల్లా వెంకట్రావు, పటాన్ ఖాదర్ బాషా, మండల ఉపాధ్యక్షులు మల్లాకోటి, చిలకలూరిపేట నియోజకవర్గ నాయకులు షేక్ మునీర్ హుసన్, లీలా కిషోర్, గాలి రాజా,అధ్యక్ష కోల ప్రమ్మ స్వాములు, సాంబ, అరుణ్ కుమార్, సూర్య, పసుపులేటి సాయి,

చంద్రగిరిలో మెగా క్రికెట్ టోర్నమెంట్

- **విజేతలకు రూ.25 లక్షల నగదు, ట్రోఫీల బహుకరణ**
- **వైఎస్ఆర్ సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**

చంద్రగిరి, ఏప్రిల్ 23 (యదార్థవాది) : చంద్రగిరి నియోజకవర్గంలోని క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీయడంతో పాటు యువతలో స్నేహ భావాన్ని పెంచడానికై మే 14వ తేదీ నుంచి వైఎస్ఆర్ గ్రామీణ మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి స్పష్టం చేశారు. తుమ్మలగుంటలోని ఆయన నివాసం వద్ద ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జ్ఞాపకార్థం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సూచితో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిల సహకారం వల్ల గ్రామీణ మెగా క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహిస్తున్నామని తెలిపారు. పంచాయతీల నుంచి ఎంత మంది క్రీడాకారులు ఆయినా పోటీలో పాల్గొనవచ్చునని, 17 సంవత్సరాల వయస్సు దాటిన వారికి మాత్రమే అవకాశం పుంటుందన్నారు. అలాగే ఒక టీమ్ లో ఆడిన వారు మరొక టీమ్‌లో ఆడటానికి వీలు లేదని, పోటీల్లో పాల్గొన దలచిన వారు వారి వయస్సు, చిరునామా ధ్రువీకరణకు సంబంధించిన పత్రాలు (ఆధార్, విద్యార్హత సర్టిఫికేట్లు) తప్పని సరిగా దరఖాస్తు ఫారాలకి జత చేయాలన్నారు. వైఎస్ఆర్ గ్రామీణ మెగా క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన దలచిన క్రీడాకారులు 11 మంది ఒక టీమ్ గా ఏర్పాటై ఏప్రిల్ 25వ తేదీ నుంచి నియోజకవర్గ పరిధిలోని ఎమ్మెల్యే కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు ఫారంతో పాటు చిరునామా, వయస్సు ధ్రువీకరణ పత్రాల నకలును తప్పనిసరిగా జత చేయాలని, పోటీల్లో పాల్గొనదానికి ఎలాంటి ప్రవేశ రుసుము వసూలు చేయడం లేదని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వివరించారు. అలాగే టోర్నమెంట్ లో పాల్గొనే ప్రతి టీమ్ ఎదితంగా క్రికెట్ కిట్‌ను అందించనుంద కరుగుతుందని వెల్లడించారు. వైఎస్ఆర్ గ్రామీణ మెగా క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో పాల్గొని మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన వారికి మొదటి బహుమతిగా రూ.లక్ష, రెండవ బహుమతిగా రూ.50 వేలు, మూడవ బహుమతిగా రూ.25 వేలు, నాలుగవ బహుమతిగా రూ.10వేలు ఇవ్వనున్నట్లు మోహిత్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గ స్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి మొదటి బహుమతిగా రూ.ఐదు లక్షలు, రెండవ బహుమతిగా రూ.మూడు లక్షలు, మూడవ బహుమతిగా రూ.రెండు లక్షలు, నాలుగవ బహుమతిగా రూ.లక్ష నగదును ఇవ్వనున్నట్లు చెప్పారు. క్రికెట్ పోటీలను పారదర్శకంగా నిర్వహించనుంది ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి నైపుణ్యత కలిగిన అంపైర్స్ తో టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించే క్రికెట్ టోర్నమెంట్ కు సుమారు 500 నుంచి 750 టీమ్‌లు వచ్చే అవకాశం ఉన్నట్లుగా అంచనా వేస్తున్నామని, అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పోటీలు ప్రారంభం నుంచి మూగింపు వరకు అన్ని ప్రాంతాల్లో క్రీడాకారులతో పాటు వారి స్నేహితులు, మ్యాచ్‌ను చూడటానికి వచ్చే ప్రేక్షకులు అందరికీ అల్పాహారం, భోజనం స్నాక్స్ ఏర్పాటు చేస్తున్నామని మోహిత్ రెడ్డి వివరించారు. గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులు అందరూ చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

స్పాస్ బదిలీల కోసం.. 25న కలెక్టరేట్ల ఎదుట నిరసన

తెలంగాణ స్టేట్ స్పాస్ ఫోరం కన్వీనర్ ఎస్.వివేక్

హైదరాబాద్, ఏప్రిల్ 23 (యదార్థవాది) తెలంగాణ రాష్ట్రంలో సుమారు 15 నెలల కాలం నుంచి ఎదురు చుస్తున్న ఉపాధ్యాయ దంపతుల స్పాస్ బదిలీల కోసం విగిగి చేసారన ఉద్యోగ ఉపాధ్యాయ దంపతులు మరొక సారి 13 జిల్లాలలోని కలెక్టరేట్ల ఎదుట శాంతియుత నిరసన ర్యాలీ కార్యక్రమాన్ని ఈ నెల 25వ తేదీన ప్రదర్శించనున్నట్లు తెలంగాణ స్టేట్ స్పాస్ ఫోరం కన్వీనర్ ఎస్.వివేక్ అన్నారు. ఈ సందర్భంగా వివేక్ మాట్లాడుతూ రాష్ట్రపతి ఉత్తర్వులు 2018 ప్రకారం ఉపాధ్యాయులను జిల్లాల కేటాయింపు ప్రక్రియ 2021 డిసెంబర్లో జరిగిందన్నారు. ఈ కేటాయింపులో భాగంగా భార్యాభర్తలైన ఉపాధ్యాయులను వారు కోరుకున్న జిల్లాల్లో కేటాయించాలని ప్రభుత్వం మెమో 1655 ప్రకారం స్పష్టంగా ఉందన్నారు. మెమో 1655 ప్రకారం 19 జిల్లాల్లో ఉపాధ్యాయ దంపతులకు జరిపిన ప్రభుత్వం, మిగిలిన 13 జిల్లాలను బ్లాక్ లిస్టులో పెట్టిందన్నారు. వందల కిలోమీటర్ల ప్రయాణం చేస్తూ, డ్యూటీలు చేస్తూ కన్నవన్నెలను వదులుకున్న వారిలో 90 శాతం మంది మహిళా ఉపాధ్యాయులు ఉన్నారన్నారు. ఎక్కువ మందికి పది సంవత్సరాలు లోపు వయసున్న పిల్లలు ఉంది, 25 సంవత్సరాల పైబడిన సర్వీసు ఉందన్నారు. ఈ పరిస్థితి, భార్యతలు విద్యాభోధనపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని అవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై సీఎం కేసీఆర్ చొరవ తీసుకొని తక్షణమే స్పందించి, ఉపాధ్యాయ కుటుంబాల్లో వెలుగులు నింపాలని విజ్ఞప్తి చేశారు.

మహేశ్వరంలో.. 650 కోట్లతో అభివృద్ధి

అభివృద్ధిపై చర్చకు మేం సిద్ధం బిజెపి నాయకులకు అవగాహన కరువు

బాలాపూర్, ఏప్రిల్ 23 (యదార్థవాది) మహేశ్వరం నియోజకవర్గంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేస్తున్న అభివృద్ధి తెలుసుకోకుండా, అవగాహనాలేమి తో బీజేపీ నాయకులు అందెల శ్రీరాములు యాదవ్ మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. శనివారం బీజేపీ నాయకులు నియోజకవర్గంలో అభివృద్ధి జరగలేదని చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ అదివారం మీర్పేట్ మంత్రి క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందెల శ్రీరాములు యాదవ్ అవగాహన లేక ఎవరో చెప్తే దదివి విసిపెంచే తత్తం అని అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి ప్రతి ఒక్కరికి కళ్ళకు కట్టినట్టు కనిపిస్తుంది కానీ మీకు కనిపించట్లేదని విమర్శించారు. సమాచార హక్కు చట్టం అనేది ఎలా దరఖాస్తు చేసుకోవాలో మొదట తెలుసుకోవాలని సూచించారు. నిన్న శ్రీరాములు యాదవ్ పత్రికా ముఖంగా చేసిన ఆరోపణను ఖండిస్తూ వందల కోట్లు నిధులు వస్తే..9 కోట్లు మంజూరైతే కోటి మాత్రమే ఖర్చు చేశారని మిగతా ఎక్కడ పోయింది, ఎవరు జేబులోకి పోయింది మాట్లాడుతూ పిచ్చోడి చేతిలో రాయి పెట్టడమే అనివరకలు అంటించారు. మహేశ్వర నియోజకవర్గంలో నువ్వు అన్నట్టు ఆరు కోట్లు, 9 కోట్లు కాదు ఏకంగా 650 కోట్లు అభివృద్ధి పనులు జరుగుతున్నయని, మరొకసారి సజెన వద్దతిలో అర్థిత కి దరఖాస్తు చేస్తే 650 కోట్లు నిధులు ఎలా వచ్చాయి, ఎన్ని వందల కోట్లు వస్తైంది, ఎన్ని పనులు పెండింగ్ ఉన్నాయో ఎన్ని వర్కులు ప్రాంనెస్ లో ఉన్నాయి సమగ్ర సమాచారం వస్తుందని అన్నారు. అర్బన్‌లో కన్నా రూరల్ ప్రాంతాలలో ఎక్కువ నిధులు ఖర్చు అవుతాయని, కనీస అవగాహన లేకుండా పత్రికల ముందుకు వచ్చి పరువు తీసుకోవద్దని అన్నారు. ఈ సమావేశంలో మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శులు బేర బాలకిషన్, మురుకుంట్ల అరవింద్ శర్మ, ఉపాధ్యక్షులు గంగాపురం లక్ష్మీ నరసింహా రెడ్డి, నిమ్మల నరేందర్ గౌడ్, కార్యదర్శి అంజయ్య ముదిరాజ్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్జుల కామేష్ రెడ్డి, బడంగ్ పేట మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రారెడ్డి, కందుకూరు మండల బీఆర్ఎస్ అధ్యక్షులు మన్నే జయందర్ ముదిరాజ్, రాష్ట్ర గిరిజన నాయకులు దీప్ లాల్ చౌహాన్, మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి, బాల్ రాజ్ గౌడ్, పొట్టి ఆనంద్, నియోజకవర్గం సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలులో..

కడత పేరుతో రైతులను నిలువున దోస్తున్న సొసైటీలు

మోర్తాడ్ రైతులను వడ్లు కడతా పేరుతో నిలువు దోపిడీ చేస్తున్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ సిబ్బంది

మోర్తాడ్, ఏప్రిల్ 22 (యదార్థవాది) సొసైటీ పరిధిలో రెండు రోజుల క్రితం కొనుగోలు చేసిన వడ్లను సైస్ మిల్లుకు పంపించడం జరిగింది, రైతులు కొనుగోలు చేసిన వే.బిల్లులు (సరుకుల పట్టి) తీసుకోవడం జరిగింది, ఇంతలో సొసైటీ సిబ్బంది మిల్లర్ చైర్మన్ రైతులకు ఫోన్ చేసి మీ వడ్లు సైస్ మిల్లర్ తీసుకోవడం లేదు కడతా మాట్లాడదాం సొసైటీకి రండి అని రైతులకు చెప్పగా అవాక్కైన రైతులు వే బిల్లులతో సహా సొసైటీ కి వెళ్లి వాళ్ల మోసాలను బయటపెట్టి ఇదేంటని ప్రశ్నించగానీళ్లు మింగిన సొసైటీ చైర్మన్, సిబ్బంది. ఉద్దేశపూర్వకంగానే రైతులను మోసం చేసి అధికారం అడ్డం పెట్టుకొని అక్రమంగా రైతుల దబ్బులను దోచుకుంటున్న చైర్మన్ మరియు సిబ్బంది బందారం నేడు బయటపడింది. గత 3 సంవత్సరాల నుంచి ఇప్పటి వరకు ఇదే విధంగా ఒక్కో లారీ వడ్లకు దాదాపు 40000/- రూపాయల వరకు రైతుల దబ్బులను సొసైటీ చైర్మన్, మరియు మిల్లర్లు కుమ్మక్కై దోచుకుంటున్నారు.ఇప్పటివరకు దోచుకున్న దబ్బు పూర్తిగా రికవరీ కావాలని అట్టి లెక్కలను బయటపెట్టాలని ఇప్పటివరకు దబ్బులు నష్టపోయిన రైతులు అందరూ రావాలని నష్టపోయిన రైతులందరికీ దబ్బులు ఇచ్చే వరకు సొసైటీని విడిచి వెళ్ళేది లేదని రైతులు వంట వార్పు కార్యక్రమం నిర్వహించడం జరిగింది, హామీలా ఖర్చు అనునంగా వసూలు చేస్తూ ప్రతి రైతుకు యదేచ్ఛగా కడతా పేరుతో దబ్బులు దోచుకుంటున్నారు. ఈ సొసైటీ చైర్మన్ ను ఎన్నుకున్న దగ్గర్నుంచి ఇప్పటివరకు సుమారు 36కోట్ల 52లక్షలు దోచుకున్నారని, బాల్కొండ నియోజకవర్గ ఎమ్మెల్యే మంత్రి ప్రశాంత్ రెడ్డి ఇలాకాలో వారి అండదండలు చూసుకొని ఇలాంటి అక్రమాలు చాలా సొసైటీలలో జరుగుతున్నాయి అని అన్నారు.

ముస్తాబాద్‌లో... ఈటల బిష్టిబొమ్మ దగ్ధం



ముస్తాబాద్, ఏప్రిల్ 23 (యదార్థవాది) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తాళ్ళ విజయ్ రెడ్డి ఆధ్వర్యంలో ఈటల రాజేందర్ బిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొమ్మిది సంవత్సరాలుగా కేసీఆర్ అవినీతిని నిరంత రాయంగా కొట్లాడుతున్న దమ్మున్న నాయకుడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని 25 కోట్ల రూపాయలు కేసీఆర్ ఇచ్చారని నిరాధారమైన ఆరోపణలు చేయడం సిఐగా సిగ్గుచేటని మండిపడ్డారు. బిఆర్ఎస్ పార్టీలో ఉంటూ అడ్డంగా దోచుకొని భూకబ్జా ఆరోపణలతో దోచుకున్నది దానుకోవ దానికి అధికారపక్షం పక్కన చేరిన మీరు మాట్లాడటం హాస్యాస్పదమని అన్నారు. నోరు ఉందులో పెట్టుకొని ఉంటే మంచిదని లేకుంటే మీపై రాళ్ల వర్షం కురిపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల సోషల్ మీడియా ఇంఛార్జి ఏదుసూరి భాస్ కుమార చందర్, నామాపూర్ గ్రామశాఖ అధ్యక్షుడు గన్ను భాను రెడ్డి,ముస్తాబాద్ పట్టణ ఉపాధ్యక్షుడు వద్దంతి మహేందర్ రెడ్డి,ఎన్ఎస్ యుయి నాయకులు మిడిదొడ్డి భాను కుమార్,మహేష్ యాదవ్, భాను, నవీన్, భాను ప్రవీణ్, సాబిల్ తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్లలో జరిగిన అమిత్ షా సభకు బిజెపి మహేశ్వరం అసెంబ్లీ రాష్ట్ర నేత కొలన్ శంకర్ రెడ్డి మాజీ సింగల్ విండో చైర్మన్ నాయకత్వంలో తరలిన బిజెపి శ్రేణులు. రాచిని శేఖర్ రెడ్డి, ఆర్ మహేందర్ రెడ్డి, శంకర్యు, ఎం.ప్రభాకర్ రెడ్డి, లింగారెడ్డి, లక్ష్మిరెడ్డి, కొండలెర్రెడ్డి, పి.సుధాకర్, బి.రవికుమార్, శ్రీశైలం, బాల్ రాజ్, బాలకృష్ణ, శ్రీనివాస్, ఎల్లయ్య అర్జున్, రాములు, నరేష్, అశోక్ తదితరులు ఉన్నారు.

-బాలాపూర్, ఏప్రిల్ 23 (యదార్థవాది)

డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

గుండ్లపోచంపేట, ఏప్రిల్ 23(యదార్థవాది) రాజన్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాలతో గుండ్లపోచంపేట మండలంలోని పెద్దమ్మ స్టేజి, లింగన్నపేట వౌస్తాలో ఎస్సై మహేష్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ వాహన తనిఖీలు నిర్వహించారు. ఎస్సై మహేష్ మాట్లాడుతూ 8 మంది మద్యం తాగి వాహనాలు నడిపిన వారిపై, సరియైన పత్రాలు హెల్మెట్ లేని 40 వాహనదారులపై మోటార్ వెహికల్ చట్టం ప్రకారం కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. వాహనదారులు మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని, రోడ్ పై కానీ ఏధులలో బహిరంగ ప్రదేశాలలో మద్యపానం చేసిన వారిపై కేసులు నమోదు చేయుదునని, ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి రోడ్డు భద్రత నియమ నిబంధనలను పాటించాలని, మండలంలో ఏలాంటి అహాంఖనీయ సంఘటనలు జరగకుండా ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్, వాహన తనిఖీలు నిర్వహించబడునని అన్నారు. ప్రతి వాహనదారుడు తప్పకుండా డ్రివింగ్ వాహనాలకు సంబంధించిన లైసెన్స్ కలిగి ఉండాలని అన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వెంకటేశ్వర్లు, ఐదయ్య ఉన్నారు.

కుండలు నీళ్లు లేని చలివేంద్రం

చలివేంద్రం పేరుతో నిధులు స్వాహా చేస్తున్న మున్సిపల్ అధికారులు



మెదక్, ఏప్రిల్ 23 (యదార్థవాది) : రామయంపేట పోలీస్ స్టేషన్ పక్కన మున్సిపల్ అధికారులు నీటి కుండ, నీళ్లు లేకుండానే చలివేంద్రకేంద్రం ఏర్పాటు చేశారు. ఎండలో తీవ్రంగా కుట్టడంతో ప్రజలు ఇబ్బంది మేరకు ఎండలో వచ్చే వారికి నీటిని అందిస్తారు. ఇలా ప్రజలకు దాహం తీర్చండుకు ఆర్భాటంగా పేటలో చలివేంద్రకేంద్రం ఏర్పాటు చేశారు. మున్సిపాలిటీ చలివేంద్ర కేంద్రాన్ని ఫ్లెక్సీ బోర్డు నీళ్లు ఒక రంజన్ కూడా పెట్టకుండా ఏర్పాటు చేశారు. దీంతో పట్టణ గ్రామీణ ప్రజలు నీళ్లు త్రాగడానికి ఇక్కడికి వచ్చి తిరిగి వెళ్ళి పోతున్నారు. బోదును చూసి వచ్చిన వారు సైతం నీళ్లు లేకపోవడంతో వెళ్లిపోతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు ఎండుకు ఏర్పాటు చేశారు. నీటిని ఎందుకు పెట్టడం లేదో ఒకసారి ఆలోచించి ప్రజలకు నీటిని అందించే విధంగా హామాలు ప్రజలు కోరుకున్నారు.

ఈటలపై రేవంతన్న టీం ఫైర్

దేవరుప్పుల, ఏప్రిల్ 23 (యదార్థవాది) టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి మీద నిరాధారమైన అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని రేవంతన్న టీం సభ్యులు శ్రీనివాస్ యాదవ్ అన్నారు. అదివారం దేవరుప్పుల మండల కేంద్రంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ ఈటల రాజేందర్ ఎంగిలి మెతుకులకు ఆశ పడే మీరు పేదల భూములు గుంజుకోని కబ్జా చేసిన కబ్జాకోరు మీరు కూడా మాట్లాడితే ఎట్లా అని ఖబర్దార్ రాజేందర్ ఇంకొకసారి మా రేవంత్ రెడ్డి గూర్చి మాట్లాడే ముందు మాటలు జాగ్రత్తగా మాట్లాడడం నేర్చుకో అని హెచ్చరించారు.

జన విజ్ఞాన వేదిక వైద్య శిబిరం

నిరంతరం వైద్య సేవలు అభినందన నీయం

కాప్రా, ఏప్రిల్ 23 (యదార్థవాది) జన విజ్ఞాన వేదిక కాప్రా, మల్కాజిగిరి, కీసర మండల కమిటీల ఆధ్వర్యంలో బిపి, షుగర్ పేషెంట్స్ కోసం మెడికల్ క్యాంపును చక్రివర్తులో ఆదివారం నిర్వహించారు. సుమారు 200 మంది బాధితులకు డాక్టర్లు పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు. అదనంగా ప్రజల కోసం మెడికల్ క్యాంపులో అదనంగా దంత వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదికరాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.శ్రీనివాస్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పి.నాగరాజు, డాక్టర్లు విద్యాసాగర్, అనూష, జయరాజ్ జన విజ్ఞాన వేదిక నాయకులు జి.కరుణాకర్ రెడ్డి, సోమయ్యచారి, శివశంకర్ రెడ్డి, రమణారెడ్డి, నాగేశ్వరరావు, వెంకటరమణ, ఎంఎల్ చౌరస్తా, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

స్వేరోస్ ఉన్నత స్థాయికి ఎదగాలి

గుడ్ల శ్రీనివాస్ మహారాజ్



బాలాపూర్, ఏప్రిల్ 23 (యదార్థవాది) : టీఎస్ డబ్బా ఆర్ ఎస్, జేసీ ఎంట్రెన్స్ పరీక్షలు కందుకూరు, నాదర్ గుల్ పాఠశాలలో రాస్తున్న స్వేరోస్ విద్యార్థులకు, తల్లిదండ్రులకు స్పీకర్ వాటర్ ను టీఎస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్ మహారాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డా.ఆర్ ఎస్ ప్రవీణ్ ఆశయాల మేరకు బాగా చదువుకొని పై స్థాయికి ఎదగాలని, తల్లిదండ్రులను, గురువులను గౌరవించాలని స్వేరోస్ విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం మహిళా కన్వీనర్ ఇందుమతి, బాలా